జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 140 విశాఖపట్నం సోమవారం 23 జనవరి 2023 8 పేజీలు వెల : 5.00

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి



## బకాయిలను వెంటనే చెల్లించకపోతే ఉద్యమం తప్పదు: బొప్పరాజు వెంకటేశ్వర్లు

అనంతపురం: ఫిబ్రవరి 5 తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించక పోతే ఉద్యమం తప్పదని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. కర్నూలులో నిర్వహించ నున్న ఏపీ జేఏసీ అమరావతి మూడవ రాష్ట్ర మహా సభల సన్నాహక సమావేశంలో భాగంగా అనంతపురంలో నిర్వహించిన భేటీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మాకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి. మా డబ్బులు కూడా ప్రభుత్వం వాడుకుంటోంది. గతంలో పండగ సమయాల్లో ముందే జీతాలిచ్చేవారు. ఒకటో తేదీకల్లా జీతాలు ఇవ్వండని అడిగే పరిస్థితి వచ్చింది. చట్టప్రకారం మాకు రావాల్సినవి కూడా ఇవ్వట్లేదు. కొత్త జీవోల ఊసే లేకుండా పోయింది. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. ఇప్పటివరకు పట్టించుకోలేదు. ఎవరికీ మినిమం టైమ్ స్కేల్ ఇవ్వట్లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇప్పటికీ అలవెన్సులేమీ ఇవ్వలేదు. ఒప్పంద ఉద్యోగులను ఎందుకు క్రమబద్ధీకరించలేదు. ఎన్ని కమిటీలకు చెప్పినా ఫలితం ఇంతవరకూ లేదు. కరోనా బారిన పడి వందల మంది చనిపోతే ఒక్క రూపాయి ఇవ్వలేదు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లు చెల్లించట్లేదు" అని బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## జీ20 కోసం పటిష్టమైన భద్రత



విశాఖ: మార్చి 28, 29వ తేదీల్లో జరిగే జీ20 సదస్సు కోసం పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు నగర సీపీ సీహెచ్ శ్రీకాంత్ వెల్లడించారు. జీ20 సదస్సుకు విదేశాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు అవుతారనే అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సదస్సు కోసం హాజరయ్యే విదేశీ ప్రతినిధులకు పటిష్ట భద్రత కల్పించనున్నట్లు సీపీ వెల్లడించారు. విదేశీ ప్రతినిధులు బస చేసే హౌటళ్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా పటిష్టంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్లెక్సీల నిషేధ గడువు పొడిగించాలి: లోకేష్



అమరావతి : ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధ గడువును పొడిగించాలని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయం చూపకుండా నిషేధం విధించడంతో లక్షలాది మంది కుటుంబాలతో నడిరోడ్డున పడ్డారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింటింగ్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న యాజమానులు, ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ రంగానికి చెందిన వారితో కనీసం చర్చించకుండా ఆగమేఘాలపై నిషేధం విధిస్తున్నట్లు జివో 65 తీసుకురావడం అనాలోచిత చర్య అని విమర్శించారు. కొన్ని హామీలిస్తూ జివో 75ను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని నెరవేర్చకుండానే సడలింపు గడువు ముగిసిపోయిందని తెలిపారు. ఈ సడలింపులు, హామీలను నెరవేర్చాలని సిఎం వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. క్లాత్ ప్రింటర్ మిషన్‌గా అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోవడంతో బ్యాంకర్లు లోన్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులో లేదని, మిషన్లు అప్‌గ్రేడ్‌కు అవకాశం లేదని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితిలో నిషేధానికి మరింత సమయం ఇవ్వాలని కోరుతున్న ఫ్లెక్సీ యూనియన్ డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించాలని కోరారు. మిషన్ల అప్‌గ్రేడ్ చేసుకోవడానికి బ్యాంకు రుణాలు ఇప్పించాలని కోరారు.

## అమెరికాలో మరోసారి కాల్పుల మోత.. 10 మందికి పైగా మృతి..




అమెరికాలో గన్‌కల్చర్ మళ్లీ ప్రజల ప్రాణాలు తీసింది. కాలిఫోర్నియాలో జరిగిన ఓ కార్యక్రమంలో విచక్షణారహితంగా కాల్పులు జరిగాయి. మోనిటరీ పార్క్ లో జరిగిన కాల్పుల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల్లో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. మోనిటరీ పార్క్‌లో చైనా కొత్త సంవత్సర వేడుకలు జరుగుతున్న సమయంలో ఓ వ్యక్తి మెషన్‌గన్‌తో విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఆగంతకుడు లూనార్ న్యూ ఇయర్ వేడుకలను టార్గెట్ చేయడం సంచలనంగా మారింది. కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ 16 మందిని ఆస్పత్రికి తరలించారు. మోనిటరీ పార్క్ లోని నైట్‌క్లబ్‌లో ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది కాల్పుల్లో గాయపడ్డ వాళ్లను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కూడా కాల్పులకు ధీటుగా సమాధానం చెప్పినట్లుగా తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 10 గంటలకు కాల్పుల ఘటన జరిగింది. మాంటెరీ పార్క్‌లో జరిగిన చైనీస్ లూనార్ న్యూ ఇయర్ వేడుకలో కాల్పులు జరిగాయి. అయితే, ఓ వ్యక్తి భారీ మెషీన్ గన్‌తో అక్కడకు వచ్చి కాల్పులకు పాల్పడినట్లు లాస్‌ఏంజెల్స్ టైమ్స్ పేర్కొంది. కాల్పులు జరిగిన స్ట్రీట్‌లోనే సియాంగ్ వాన్ చాయి అనే వ్యక్తి బార్బెక్యూ రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు. రాత్రి 10 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు అతడి చైనీస్ రెస్టారెంట్లోకి వచ్చి తలుపులు వేసుకున్నారని.. అయినా వారిని వదలకుండా వారిపై అతను కాల్పులు జరిపినట్లుగా తెలుస్తోంది.

## పార్స్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణపై అవగాహన సదస్సు...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా పది లక్షల మంది బహుజనుల సంతకాల సేకరణ కోసం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అవగాహనా సదస్సును విజయవాడ లోని డాక్టర్ చందు ఆఫీసు లో నిర్వహించింది. ఈ అవగాహన సదస్సు ఆదివారం స్టేట్ కోఆర్డినేటర్ మమ్మీ అప్పారావు అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు IRS vrs పాల్గొన్నారు. మొదటగా స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు విచ్చేసిన పెద్దలు అడ్వైజరీ కమిటీ చైర్మన్ ప్రముఖ విజయ నర్సింగ్ విద్యాసంస్థల అధినేత తట్టి అర్జున్ రావు మరియు సభ్యులను ముఖ్య అతిథులు, గౌరవ అతిథులను సభకు పరిచయం చేసి. ఈ సభను ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందించిన డాక్టర్ కందుల చందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం సభలో మాట్లాడిన గుంజి నరసింహారావు కందుల చందు చందును అభినందించారు .అనంతరం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మొదలుపెట్టిన నాటి నుండి ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల గూర్చి పార్స్ ఆధ్వర్యంలో రెండుసార్లు ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీ విషయాలను తెలియజేశారు . నరసింహారావు మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలాన్ని మీడియా పాత్రను ప్రముఖంగా గుర్తించి ప్రతి ఒక్క కార్యక్రమం లకు చేరువయ్యేలా మీడియా వ్యవస్థను తయారు చేశారని అని కొనియాడారు. సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా యువత ముందుకు వచ్చేలా చందులాటి యువకులు తోటి యువతను ప్రోత్సహించి పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు . అనంతరం మాట్లాడిన స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్ కొన్ని కొన్ని ప్రాంతాలలో సంతకాల సేకరణ నత్తనడకన ఉందని ఇక నుంచైనా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్రంలోని అన్ని సంఘాల సభ్యులకు విజ్ఞప్తి చేశారు.





**అనంతరం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె శివభాగ్యరావు మాట్లాడుతూ..**

ఆశయ సాధనలో ఎవరికి వారు నిర్ణయించిన ప్రకారం పూర్తి చేస్తే కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చు అని ఆ విధంగా రాబోవు కాలంలో మనం తలపెట్టిన యజ్ఞం పూర్తవుతుందని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అనుబంధ సంఘాల సభ్యులు అలాంటి నియమ నిబంధనలు పాటిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేయాలి అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నియమ నిబంధనలకు ఆశయాలకు ఆకర్షితుడై చేరిన డాక్టర్ కందుల చందును ప్రత్యేకంగా అభినందించారు. తలపెట్టిన సంతకాల సేకరణ మార్చి నెలాఖరు వరకు పూర్తిచేశాలా ప్రతి ఒక్కరూ తమ శక్తి యుక్తులను ఉపయోగించాలన్నారు. అనుబంధ కమిటీలలో సభ్యులను చేర్పించడం సంతకాల సేకరణ పార్స్ ఆశయాలను గ్రామస్థాయి నుండి బహుజన ప్రజలకు కల్పించడం ప్రతి అవగాహన కార్యక్రమాన్ని మాస్టర్ కి టీవీ, ప్రజాపాలన దినపత్రిక అనుబంధంగా ముందుకు వెళ్లగలిగితే అతి తక్కువ కాలంలో (మిగతా 2లో..)

## త్వరలో 14వేలకు పైగా..

# ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్..!




అమరావతి ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ సర్కార్ రాష్ట్రంలో నిరుద్యోగులకు మరో గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే పలు ఉద్యోగాల నియామకం పరీక్షలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. మరో భారీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 14 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి మరో విడత నోటిఫికేషన్ జారీకి జగన్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఉద్యోగ నియామక రాత పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోంది. దీనిపై వచ్చే వారం రోజుల్లో జగన్ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుందని అధికార వర్గాలు వెల్లడించాయి. అంతా సజావుగా జరిగితే.. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 14,523 ఉద్యోగాలకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా రికార్డు స్థాయిలో 1.34 లక్షల కొత్త ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతోపాటు కేవలం నాలుగు నెలల వ్యవధిలో వాటిని భర్తీకి చర్యలు చేపట్టారు. 2019 జూలై – అక్టోబర్ మధ్య మొదటి విడతగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నియామక ప్రక్రియను చేపట్టింది. అయితే, అప్పట్లో మిగిలిపోయిన ఉద్యోగాలకు 2020 జనవరిలోనే రెండో విడత నోటిఫికేషన్ జారీ చేసి, కరోనా సమయంలో కూడా ఆ ఏడాది సెప్టెంబరులో పరీక్షలు నిర్వహించి నియామకాలు పూర్తి చేసింది.అయితే, ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న, ఇంకా మిగిలిపోయిన ఉద్యోగాల భర్తీకి ఇప్పుడు మరో విడత నోటిఫికేషన్ జారీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నారు. గత రెండు విడతల మాదిరే.. ఈ సారి కూడా ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖకు అప్పగించింది. గత రెండు విడతల్లో ఉద్యోగ నియామక రాత పరీక్షలను పూర్తి స్థాయి ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించగా.. ఈ సారి మాత్రం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# పార్స్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణకు అవగాహన సదస్సు...







**(మొదటి పేజీ తరువాయి)**

అనుకున్న ప్రకారం సంతకాల సేకరణ పూర్తి చేయగలమని అనంతరం రాజకీయ పార్టీగా అవతరించడవే కాక 175 నియోజకవర్గాలలో నాయకులను నిర్ణయించి రాబోవు ఎన్నికలలో పాల్గొనవచ్చు అని ఆ విధంగా మన బహుజనుల రాజకీయంగా బలాన్ని నిరూపించుకొని రాజ్యాధికారం సాధించవచ్చు అని అన్నారు. అనంతర కార్యక్రమంలో పార్స్ ఆశయాలకు ఆకర్షితులై సభ్యునిగా చేరిన డాక్టర్ కందుల చందును పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కేంద్ర కమిటీ సభ్యునిగా పార్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జునరావు, నేషనల్ కన్వీనర్ కె భాగ్య రావు మరియు సభ్యులు చేతుల మీదగా నియామక పత్రం అందజేసి అభినందనలు తెలియజేశారు.

**విజయా నర్సింగ్ సంస్థల విద్యాసంస్థల అధినేత తట్టి అర్జునరావు మాట్లాడుతూ..**

గత కొన్ని దశాబ్దాల నుండి బీసీలు అధికారంలోకి రావాలి అని అనేక బీసీ పార్టీలు నెలకొల్పాలని కొందరు నెలకొల్పి పరాభవం పొందిన వాళ్ళు కొందరు ఇలా అనేక రకాలుగా తలోక దారిలో పయనించి విఫలమయ్యారు అని అలాకాకుండా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఒక ప్రణాళిక బద్ధంగా అనుబంధ సంఘాలలో సభ్యులను చేర్పించి అన్ని కులాల వారికి ప్రాధాన్యం చేకూరేలా ఆలోచన చేసి ముందుకు నడుస్తుందని రాబోయే అతి తక్కువ కాలంలో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి అనేక విజయాలను సాధించడమే కాక రాజ్యాధికారం కూడా తప్పక సాధిస్తుంది అని తన ఆకాంక్షను తెలియపరిచారు.

**ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ**

అనుబంధ సంఘాలలో ఉన్న సభ్యులందరితో ఒకరోజు నిర్ణయించుకొని సంతకాల సేకరణను ఒక ఉద్యమంలా ఎలా ముందుకు తీసుకువెళ్లాలి, రాజకీయ పార్టీగా ఎలా తయారవ్వాలి దాని ముందు మనం చేయాల్సిన పనులు అలాగే నాయకులుగా ఎదగాల్సిన వాళ్లు తీసుకునే కొన్ని నిర్ణయాలపై రాబోవు రోజులలో ఒక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలి అని సలహా ఇచ్చారు. దీనిపై స్పందించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ శివ భాగ్య రావు ప్రతి ఒక్కరూ అర్జునరావు సలహాలను స్వాగతిస్తూ త్వరలో ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా గురించి అర్జున్ రావు మాట్లాడుతూ డాక్టర్ శివ భాగ్య రావు స్థాపించిన స్నేహ గ్రూప్ సాకోపా శాఖలుగా విస్తరించి ఈరోజు బహుజనులకు ఒక మంచి ప్లాట్ఫారం మన కోసం ఏర్పాటు చేశారని మన బహుజనులు చేసే ప్రతి కార్యక్రమాన్ని మన మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేయవచ్చు అని మీడియా వ్యవస్థను ఏర్పాటు చేసిన శివ భాగ్య రావు కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలకు ఆకర్షితుడై ఈరోజు కేంద్ర కమిటీ సభ్యునిగా నియామక పత్రం తీసుకున్న డాక్టర్ కందుల చందు మాట్లాడుతూ మనిషిలో స్వార్థం ఉన్నంతవరకు మనము విజయం సాధించడం కాదని ఆ స్వార్థాన్ని ప్రక్కన పెట్టి ప్రజల కోసం బహుజన రాజ్యాధికారం కోసం పరితపిస్తున్న









నేషనల్ కన్వీనర్ కటికల శివభాగ్య రావు కి ప్రతి ఒక్కరూ సహకరించి ఆయన అడుగుజాడలలో బహుజనులందరూ ముందుకు సాగి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తన వంతు సహాయ సహకారాలు శక్తివంచన లేకుండా అందిస్తానని మాట ఇచ్చారు. మన ఆలోచనలలో స్వార్థం లేకుండా పార్స్ ఆశయాలను అమలు చేయగలిగితే విజయం దానంతట అదే వస్తుంది అని ఈ కార్యక్రమాన్ని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వివిధ అనుబంధ సంఘాల సభ్యులు సేకరణలో భాగంగా సి ఎస్ టి బి సి మైనారిటీ మరియు ఇతర వెనుకబడిన వర్గాల వారికి అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ జరిపితే అతి తక్కువ కాలంలోనే అనుకున్న కార్యక్రమాలు విజయవంతం చేయొచ్చని అదేవిధంగా ఆశయాలు నచ్చి పార్స్ లో సభ్యునిగా చేరిన తనకు కమిటీ సభ్యునిగా నియామక పత్రం అందించినందుకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివభాగ్య రావు కు అడ్వైజరీ చైర్మన్ తట్టి అర్జునరావు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ గుంజి నరసింహారావు స్టేట్ కోఆర్డినేటర్ కే రవి కుమార్ , స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు, ఏపీ స్టేట్ మాస్టర్ కి టీవీ ఛానల్ ఇంచార్జ్ గురజాల శ్రీనివాసరావు, స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్ దానరి కేశవరావు ఇతర పార్స్ అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రష్యన్ సోషలిస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ 99వ వర్ధంతి వేడుకలు



రొంపిచర్ల ప్రజా పాలన ప్రతినిధి (జనవరి 22) రొంపిచర్లలోని స్థానిక బిసి కాలనీలో గల భగత్ సింగ్ భవనములో రష్యన్ సోషలిస్ట వ్యవస్థాపకులు లెనిన్ 99వ వర్ధంతి వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. లెనిన్ చిత్రపటానికి భగత్ సింగ్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెనిన్ ఆలోచనలు ప్రపంచానికి అవసరమని అన్నారు. గుత్త పెట్టిబడిదారులు తమ లాభాల కోసం వివిధ దేశాల మధ్య విద్వేషాలు రగిలించి యుద్ధ సామానులు అమ్ముకుంటూ లాభాలు గడిస్తున్నారని అన్నారు. బడా పెట్టుబడి దారుల ఎత్తుగడలను గమనించి ప్రపంచ ప్రజలు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించి సమసమాజం సాధించటమే లెనిన్ మహాశయునికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఎస్.రామ కృష్ణంరాజు,శేషంరాజు,మస్తాన్ వలి, వెంకటసుబ్బరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొలం డాక్యుమెంట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన అంబేద్కర్ నగర్ లో డోర్ నెంబర్:20-106 నివాసం ఉంటున్న గరికముక్క పెద్ద కోటేశ్వరరావు S/O గరిక ముక్కు నాగేశ్వరరావు అనబడు నేను తేదీ 08-11-2004 సంవత్సరంలో సవ్వల వెంకటేశ్వరరావు S/O సవ్వల నరసయ్య వద్దనుండి 75 సెంట్లు భూమిని కొనుగోలు చేయడం జరిగింది.దానికి సంబంధించినది రీ-సర్వే 173/1బి,దానికి సంబంధించి రిజిస్ట్రేషన్ 7000/04 గా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగింది. దానికి సంబంధించిన రీ సర్వే 173/1b నేను ఈ మధ్యకాలంలో నివాసం ఉంటున్న ఇంటి నుండి మరొక ఇల్లు మారేటప్పుడు దారిలో గాని,మరి ఎక్కడో కానీ నా పొలం డాక్యుమెంట్ పోయినది ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.ఇది యదార్థం!

**ఇట్లు**
**గరికముక్కు పెద్ద కోటేశ్వరరావు**
**S/O నాగేశ్వరరావు.**
**ఇబ్రహీంపట్నం (మండలం)**
**గొల్లపూడి-అంబేద్కర్ నగర్**
**ఎన్టీఆర్ జిల్లా,**
**ఫోన్ నెంబర్ :80747 8527.**

## ప్రశాంత వాతావరణం లో ప్రారంభం అయిన కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్ష..



మచిలీపట్నం టౌన్. జనవరి 22 ప్రజాపాలన : కృష్ణా జిల్లా మచిలీపట్నం లో కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో ప్రారంభం అయింది.. జిల్లా ఎస్పీ పి జాషువా పర్యవేక్షణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోమని ఆదేశించగా అడిషనల్ ఎస్పీ , డీఎస్పీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోగా దూర ప్రాంతాల నుండీ పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులు కేంద్రాలకు ముందుగానే చేరుకున్నారు. మచిలీపట్నం లో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో మొత్తం 7292 మంది అభయర్థులు ధరకాస్తు చేసుకోగా అందులో 5747 పురుషులు1545 మంది మహిళలు ఉన్నారు. శ్రీ చైతన్య కాలేజ్ , పద్మావతి డిగ్రీ, నిర్మల ,నోబుల్ , ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల , డి ఎం ఎస్ ఎస్ హెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ , ఆర్ కె జూనియర్ కాలేజి , స్టైన్ ఫ్రాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ , హిందూ కాలేజ్, శ్రీ బాలాజీ ల లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మచిలీపట్నం లో 11 కేంద్రాలలో 10 గంటల వరకే. పరీక్ష రాసేందుకు అనుమతిని యివ్వడం జరిగింది. పోలీసులు నిఘా పరివేక్షపలో ఎటువంటి అవకతౌకలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. రాతపరీక్షకు ఆలస్యంగా వచ్చిన హిందూ కళాశాలలో ముగ్గురు అభ్యర్థులు నిర్మల స్కూల్ లో ముగ్గురు అభ్యర్థులను పరీక్షకు అనుమతించలేదు. మచిలీపట్నం ఎస్ సి హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 1100 మంది అభ్యర్థులకు గాను 994 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 106 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు 90.36% గా ఉంది.

## కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే ఫోటోగ్రాఫర్ లకు స్ఫూర్తి



మచిలీపట్నం టౌన్. జనవరి 22 ప్రజాపాలన : ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ మరియు కెనాన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మచిలీపట్నం వి.వి.ఎస్ గ్రాండ్ లో ఆదివారం ఎనిమిది గంటల ఫోటోగ్రాఫ్ వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. ఈ వర్క్ షాప్ ను రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల రాష్ట్ర సంఘం లీగల్ అడ్వైజర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ విగ్రహాన్ని జిల్లా పరిషత్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఘనత మచిలీపట్నం ఫోటోగ్రాఫర్స్ కి దక్కిందని అన్నారు. మారుతున్న టెక్నాలజీని నేటి యువ ఫోటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఫోటోగ్రాఫర్లు వృత్తి చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరితో అనుసంధానమైన వృత్తి ఫోటోగ్రఫీ అని బాలాజీ అన్నారు. గత తరాన్ని నేటి తరానికి, నేటి తరాన్ని రాబోయే తరానికి అందించడానికి ఏకైక సాధనం ఫోటోగ్రఫీ అని అన్నారు. విశాఖపట్నం చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ భూపాల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఫోటోగ్రఫీ సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర సంఘ కోశాధికారి చిలంకుర్తి శేషు అన్నారు. రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో వర్క్ షాప్ ఏర్పాటు చేసినట్లు శేషు తెలియజేశారు. ఈ సందర్భంగా కెనాన్ కెమెరా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి వరుణ్ మాట్లాడుతూ తమ కంపెనీ ద్వారా అత్యధిక ప్రొడక్ట్స్ ను మార్కెటింగ్ చేయడం జరుగుతుందని, ఫోటోగ్రాఫర్స్ కు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా సెమినార్స్ ఏర్పాటు చేసి టెక్నాలజీని తెలియజేస్తున్నట్టుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం, తూర్పు పశ్చిమగోదావరి జిల్లా సంఘం చైర్మన్ రాము, పశ్చిమగోదావరి జిల్లా సంఘ చైర్మన్ శ్యామ్ బాబు, ఏలూరు జిల్లా చైర్మన్ భాష, మచిలీపట్నం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పూర్వ వర్కింగ్ అధ్యక్షులు శ్రీరామ్, బాబి, సుధా స్టూడియో సుధీర్, హరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం పెడన అవనిగడ్డ పామర్రు గుడివాడ కు చెందిన పలు ఫోటోగ్రాఫర్ పాల్గొన్నారు.

## మామిడి రైతులను ఆదుకోండి



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి:ప్రపంచ దేశాలలో నూజివీడు మామిడికి మంచి గిరాకీ ఉంది. మామిడి అనగానే టక్కున గుర్తుకు వచ్చేది నూజివీడు ప్రాంతమే. పేరుకే నూజివీడు మామిడి... ఇక్కడ మామిడి రైతులు మాత్రం పూర్తిస్థాయిలో నష్టాల పాలవుతున్నారని జోషి అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ సందర్భంగా సన్నకారు రైతు జోషి మాట్లాడుతూ తరతరాలుగా మామిడి సాగు చేస్తున్నామని ఒక ఏడాది తెగుళ్ళు, మరొక ఏడు దళారులు దోపిడీతో మామిడి రైతన్నలు నష్టాల పాలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన మూడేళ్లుగా కరోనా మహమ్మారి కారణంగా మామిడి ఎగుమతులు అమ్మకాలు లేక కాయలు పూర్తిగా కుళ్ళిపోయి, ఈ ప్రాంత రైతాంగం నష్టాల ఊబిలోకి ఇరుక్కున్నట్లు వివరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసా కేంద్రాలు ప్రతి గ్రామంలోనూ నిర్మించి విత్తనం నుండి విక్రయం వరకు రైతుకు పూర్తి భరోసా కల్పిస్తుందని హామీ ఇచ్చారని తెలిపారు. కరోనా వెసులుబాటు కలిగిన ప్రస్తుత తరుణంలో మామిడిని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఎగుమతులు చేయడం ద్వారా రైతులకు మద్దతు ధర ప్రకటించాలని జోషి డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది మామిడి కి గిట్టుబాటు ధరలు లభించకపోతే ఈ ప్రాంత రైతాంగానికి ఆత్మహత్యలు శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపి ఈ ప్రాంత రైతాంగం ఆవేదన, మామిడి సాగు విశిష్టతలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వివరించి నూజివీడు మామిడికి గిట్టుబాటు ధరలు అందించాలని కోరారు.

## చదువుల తల్లికి ఆపన్న హస్తం అందించిన ప్రముఖ వైద్యులు




పిడుగురాళ్ల..ప్రజాపాలన... ప్రతినిధి...సరస్వతి కటాక్షం ఉండి లక్ష్మీ కటాక్షం లేని పేద సరస్వతీ పుత్రిక గురించి తెలుసుకొని తక్షణమే 15.000 సాయం చేసిన డాక్టర్ అశోక్ కుమార్ పలనాడులో ఎంతోమంది దాతలకు సాయం చేసి ఆయన ఒక రుణదాతగామిగిలిపోయిన వైనం .ఆయనే పేదల పాలిట అరుణోదయుడు పల్నాడు హాస్పిటల్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్..పదవ తరగతిలో 560 మార్కులు వరకు సాధించి పై చదువులు చదివించలేని ఆర్థికస్తోమత లేని పేద విద్యార్థిని గురించి సోషల్ మీడియాలో తెలుసుకుని గతంలో ఇద్దరు జర్నలిస్టులు 10.000 సహాయం చేసి.ఇంకా దాతల ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సరస్వతి పుత్రిక అని వస్తున్న వార్త పై స్పందించిన చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ యజమాని డాక్టర్ అశోక్ కుమార్ తక్షణమే 15.000 సాయం అందించారు. త్వరలో మరింత సాయం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం బాలిక తల్లిదండ్రులకు ఎకౌంటు ద్వారా డబ్బులు పంపించారు.

## సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ నంబి నరసింహయ్య కు విప్లవ జోహార్లు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ నంబి నర్సింహయ్య 22-1- 2023 ఉదయం గుండెపోటుతో ఆదోని మండలం డానాపురంలో మరణించారు. కామ్రేడ్ నరసింహయ్యకు ఏపీ రైతు కూలి సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ జగ్గంపేట స్థానిక యుటిఎఫ్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమం అగ్రనాయకత్వం కామ్రేడ్ చంద్ర, తరిమెల నాగిరెడ్డి,నీలం రామచంద్రయ్య ల అనుచరుడుగా, రాయలసీమ ప్రజల నీరు, పరిశ్రమలు ,భూమి ఆకాంక్షల ప్రతినిధిగా,విశాల ప్రజా ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమై ఉన్న కామ్రేడ్ నరసింహయ్య మరణం సీపీఐఎంఎల్ జనశక్తి పార్టీకి, మొత్తం విప్లవ ఉద్యమానికి తీరని నష్టమన్నారు.కామ్రేడ్ నర్సింహయ్య ఎంతో సహనవంతుడని,తన కొడుకు ఎన్కౌంటర్లో అమరుడైన భావించకుండా తన కుటుంబాన్ని విప్లవమోద్యమానికి అంకితం చేసుకున్న త్యాగజీవి అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రేపు 23వ తేదీ ఆయన స్వగ్రామం డానపురంలో జరిగే అంతిమయాత్రలో రైతు కూలీ, విప్లవ శ్రేణులు పాల్గొనవలసిందిగా కోరారు.లిఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్,రాష్ట్ర నాయకులు కొండా దుర్గారావు, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఆర్.సతీష్,రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే సతీష్, సురేష్ లి పాల్గొన్నారు.

## కేశినేని నాని పుట్టినరోజు వేడుకలు జరిపిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి విజయవాడ పార్లమెంట్ ఎంపీ కేశినేని నాని పుట్టినరోజు సం దర్భంగా పట్టణంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా ఎంపీ పేరు మీ దగా ఉన్నకేకును కట్ చేశారు అనంతరం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్ర మం లో తెదేపా నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దందోలు భక్తవత్సలం రెఢిని పరామర్శిన బొల్లినేని జగన్నాథం నాయుడు



శ్రీకాళహస్తి – ప్రజా పాలన ప్రతినిధి:మాజీ ఏపీ సీడ్స్ డైరెక్టర్ దందోలు భక్తవత్సలం రెఢిని సామాజిక సేవకులు అన్నదాత పేదల పెన్నిధి రాచ గున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు తన అనుచరులతో కలిసి పరామర్శించారు. ఇటీవల భక్త వత్సల రెఢి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఆయన స్వగ్రామం అయిన తొండమనాడుకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బొల్లినేని జగన్నాథం నాయుడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే తాను వచ్చే ఎన్నికల్లో ఎం ఎల్ ఏ అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పి తనకు మద్దతు తెలపాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో బొల్లినేని. జగన్నాథం నాయుడుతో పాటు శ్రీకాళహస్తి మండలంలోని పాపనపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య యాదవ్, సురావారిపల్లి ప్రసాద్ రావు, ఉడవలపాడు సుబ్రమణ్య యాదవ్, శివయ్య యాదవ్, పాత గుంట సుబ్రమణ్య యాదవ్,పలువురు శ్రీకాళహస్తి నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## పిల్లి చెంగమ్మ మృతికి ఎమ్మెల్యే సంతాపం



శ్రీకాళహస్తి –ప్రజాపాలన ప్రతినిధి : శ్రీకాళహస్తి మండలంలోని అమ్మపాళ్యెం దళితవాడలో మృతి చెందిన పిల్లి చెంగమ్మ భౌతికఖాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, దహన సంస్కారాలకు 10వేల రూపాయలు ఆర్థిక సాయంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి అందజేశారు.

## శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వలసల జోరు



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి :రేణిగుంట మండలం,గుత్తివారి పల్లి గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సుమారు 30 మంది ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో కృష్ణారెడ్డి,గురవయ్య,హేమాద్రి రెడ్డి,సుధాకర్ రెడ్డి,చీరాల రెడ్డి, నాగభూషణం రెడ్డి,కోదండపాణి రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి,చంగల్ రాయులు, వాసుదేవరెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలాగే శ్రీకాళహస్తి గౌరవ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పేద ప్రజలకు చేస్తున్న సేవా ఆలాగే శ్రీకాళహస్తిని అభివృద్ధి పదంలో నడపడం కోసం అనునిత్యం శ్రమిస్తున్న మధుసూదన్ రెడ్డి కి మేమందరం తోడుగా ఉండడం కోసం నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల నాయకులు మునిరెడ్డి, ధనంజయ రెడ్డి,సుబ్రమణ్యం యాదవ్ మరియు నియోజకవర్గ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు సమావేశం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 22 :భారతీయ జనతాపార్టీ భీమిలి అసెంబ్లీ ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా ప్రవాస యోజన కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి ఆనందపురం మండలం వెల్లంకి శక్తి కేంద్రంలో పర్యటించినట్లు శక్తి కేంద్ర ప్రముఖ్ ఉత్తరాంధ్ర కిసాన్ మోర్చ సోషల్ మీడియా కన్వీనర్,పి.వి.వి ప్రసాద రావు పట్నాయక్ తెలియజేశారు. ఈ సమావేశంలో వెల్లంకి శక్తి కేంద్రానికి సంబంధించిన 81,82, 83,84, పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు బిజెపి నాయకులు బోర శ్రీను, పి.సాయి రమేశ్,మాధ బత్తుల బుజ్జి,సాయి కిషోర్,కేవీవీ సూర్యనారాయణ,చుక్కా రాంబాబు పాల్గొని వెల్లంకిలో పార్టీ బలోపేతం కోసం చర్చించారు, ప్రతి నెల ఆఖరి ఆదివారం జరుగనున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మన్ కీ భాత్ (మనసులోని మాట) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

## ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి: ప్రకాష్ పాగళ్ళ



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో దళిత ఆదివాసీలు తరతరాలుగా అనుభవిస్తూన అంటరానితనం. అత్యచారాలకు. గురవుతున్న జాతులను అభీవృద్ధి పర్చేందుకు ఈ జాతకులకు విద్యా .ఆరోగ్యం . ఉపాధి. రంగాలను మెరుగుపరచుటకు . ఎస్సీ.ఎస్టీ.సబ్ప్లాన్ 2013 చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని శనివారము మాజీ హెూం మంత్రి.పత్తిపాడు శాసన సభ్యులు మేకతోటి సుచరిత ను దళిత ఆదివాసీ సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ అత్యవసర అసెంబ్లీ సమావేశాం ఏర్పాటు చేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాం. 2013నకు విధించిన పది సంవత్సరాల కాల పరిమితి 2023నాటితో ముగియనున్న కాలపరిమితిని తొలగించి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి . ప్రతి ఆర్థిక సంవత్సరములో ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సం,, లో కేటాయించిన బడ్జెట్ కు అదనంగా కలిపి ఖర్చు చేయాలని. చట్టంలోని సెక్షన్ 22/1/ప్రకారం సబ్ ప్లాన్ బడ్జెట్ పర్యవేక్షణకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు సక్రమంగా పని చేసే విధంగా కృషి చేయాలని అన్నారు వినతిపత్రం అందజేసిన వారి లో దళిత ఆదివాసీ సంఘాల నాయకులు. ఏకలవ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు. కే వెంకటేశ్వరరావు. యనాది హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏసుబాబు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరస్వామి. భీమ్ సేనా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపూ నీలబరం. దళిత బహుజన పరివర్తన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీకాత్ రావినుతల కమల కుమారి. కొరివి రజినీ కాంత్ ఉప్పల పాటి ముని తదితరులు పాల్గొన్నారు

## విస్తృతస్థాయి లో ప్రచారం తోనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు: నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి




పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి): జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా స్థానిక రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ తయారు చేసిన"రహదారి భద్రతా అవగాహన ప్రచార రథాన్ని'' నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పల్నాడు జిల్లా సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీసులు శివశంకర్ రెడ్డి ఇరువురు స్టేడియంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన నరసరావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఒక మహిళ స్వచ్ఛందముగా రోడ్డు పైకి వచ్చి రోడ్డు ప్రమాదాల నివారణకు 2014 నుండి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు అని వీరు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రధాన అంశం గా తీసుకుని, స్కూల్స్ లో కాలేజీల్లో రోడ్డు భద్రత పై అవగాహన కలిపిస్తున్నారు అని,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా"రోడ్డు ప్రమాదాలు–వాటి నివారణకు"మొదటి ప్రాధాన్యత నిస్తున్నారు అని ఈ విధంగా పనిచేసే మహిళా యన్ జి. ఓ లని ప్రోత్సాహం ఇవ్వాలి అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా పోలీసు అధికారి శివశంకర్ ఐ. పి. యస్ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ యన్ జి. ఓ స్వచ్ఛంద ముగా ప్రచార రథాన్ని ఏర్పాటు చేయడం మంచిది అని అన్నారు. రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ మేము 2014 లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై అవగాహన కలిపించడానికి "రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ని స్థాపించి, స్వచ్ఛంద ముగా అనేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాము అని 2023 సంవత్సరం లో "స్వచ్ఛత పక్వడా అనే నినాదంతో తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అదేశాల మేరకే అబ్సెర్ వెన్సు ఆఫ్ రోడ్డు సేఫ్టీ వీక్ నిర్వహి0చుచున్నాము అని పేర్కొంటూ మా ప్రచార రథానికి జండా ఊపిన ప్రజా ప్రతినిధుల కి అధికారులకి మా ధన్యవాదాలు అని మా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రాంతీయ కమిటీలు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించు చున్నారు అని తెలిపారు. ఈరోజు నుండి వారం రోజులు వరకు స్టేడియంలో జరుగుతున్న ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు బల ప్రదర్శన తిలకించడానికి వచ్చే వేలాదిమంది కి రోడ్డు భద్రత పై అవగాహన మరియూ కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్ జి ఓ సభ్యులు వెంకటేశ్వరరావు, బంగారయ్య, సాంబశివరావు, కోటేశ్వరరావు వంశీ కృష్ణా హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన 12వ వార్డు బిల్లాల్ మసీదు కమిటీ: ఎమ్మెల్యే సొంత నిధులలో బిలాల్ మసీదుకు 5 లక్షల మంజూరు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి): తమ సొంత నిధుల తో 12వ వార్డు బిలాల మసీదుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నట్లు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో 12వ వార్డ్ బిలాల్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవనీయులు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . వార్డు మైనార్టీలు సోదరులు అందరు కలిసి కమిటీ ఆధ్వర్యంలో జిలాని ని కన్వీనర్ గా కమిటీ వారు నామినేట్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవనీయులు శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వార్డు పెద్దలు మరియు కమిటీ వారు వెళ్లి చెప్పగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి 12వ వార్డు కన్వీనర్ గా జిలాని ని నియమించడం జరిగింది . 12వ వార్డు బిలాల్ మసీదుకు ఎమ్మెల్యే తమ సొంత నిధుల నుంచి ఐదు లక్షలు రూపాయలు మసీదుకు కేటాయించడం జరిగింది మసీద్ కమిటీ నెంబర్స్ మరియు మత పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి సన్మానం చేయడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో 84వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 22: స్వర్గీయ నంద మూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 84వ రోజు పేరలి కి చెందిన మద్దిబోయిన బుల్లియ్య కుమార్తె సుష్మాసాయి గారి పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి సహకారంతో దాదాపు 250 మంది పేదలకు దాతలతో కలిసి నరేంద్ర వర్మ అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలను ప్రతి ఒక్కరిని సత్కరించి నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున ఆర్థిక సహాయం



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 22. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన దామర్ల బాబురావు గారి కుమారుడు గురుచరణ్ ఇటీవల కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్ లో చికిత్స పొందుతూన్న నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు 6500/బి రూపాయలు యాజలి గ్రామంలోని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు షేక్ కరీముల్లా, యాజలి గ్రామ పెద్దలు పేరాల సురేష్, శ్యామ్ బాబు, తాండ్ర శ్రీరామ్ మొదలగువారు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT

## సంపాదకీయం

**సోమవారం 23, జనవరి 2023**

## కార్పొరేట్లకు వరాలు...ప్రజలకు భారాలు

రాష్ట్రంలోని కోటి 89 లక్షల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధమైంది. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ప్రక్రియ ప్రారంభమైంది. వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు క్రమంగా ఎసరుపెడతారు. సెల్‌ఫోన్ మాదిరిగానే ముందు డబ్బు చెల్లించి కరెంట్ బ్యాలెన్స్ వేయించుకుని విద్యుత్ వినియోగించుకునే విధానం రానున్నది. వ్యవసాయ విద్యుత్ పేరుతో అదానీ కంపెనీతో 30 సంవత్సరాలు పాటు 7 వేల మెగా వాట్ల విద్యుత్ ఒప్పందాన్ని గుట్టు చప్పుడు కాకుండా చేసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో, వాతావరణంలో వచ్చిన మార్పుల వలన ప్రతి కుటుంబంలోనూ, సంస్థలోనూ విద్యుత్ వినియోగం రోజురోజుకీ అధికమవుతున్నది. గతంలో ప్రభుత్వ రంగానికే పరిమితమైన విద్యుత్ క్రమంగా ఉత్పత్తి మొదలుకొని పంపిణీ వరకు బడా కంపెనీల పరమవుతున్నది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ చట్ట సవరణలు, సంస్కరణల ముసుగులో అడ్డగోలు దోపిడీకి అవకాశం కల్పిస్తున్నది. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పూర్తిగా లొంగిపోయింది. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని, ఇక బాదుడు ఉండదని, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందరికి అందిస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎ) తిరగ రాస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. కానీ అది జరగలేదు. ఈ 44 నెల కాలంలో దొడ్డిదారిన విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. గత సంవత్సరం స్లాబులు మార్చి, రేట్లు పెంచి ప్రత్యక్షంగా 1400 కోట్ల రూపాయల భారం వేశారు. 2014 నుండి 19 వరకు వినియోగించుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా, సరిపోలేదని చెప్పి ట్రూ అప్ చార్జీల పేరుతో అదనంగా 2820 కోట్ల రూపాయలు వడ్డించారు. ఆరు నెలల క్రితం ప్రారంభమైన ఈ వసూళ్లు మరో 30 నెలలు కొనసాగుతాయి. మరో రూ. 896 కోట్ల ట్రూఅప్ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. అదనపు డిపాజిట్లు, పెనాల్టీలు, విద్యుత్ సుంకం, స్థిరచార్జీల పేరుతో కనపడకుండా పీక్కు తింటున్నారు. చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలు, చిన్న పరిశ్రమలు, స్థానిక సంస్థలను వదిలిపెట్టకుండా చార్జీలు పెంచేశారు. ఈ భారం పరోక్షంగా సాధారణ ప్రజలపైనే పడుతుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలు, ఇతరులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించే విద్యుత్తుకు తూట్లు పొడుస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణీ సంస్థలు తమ వార్షిక ఆదాయ నివేదికలను విద్యుత్ నియంత్రణ మండలి (ఇఆర్‌సి) ముందు ఉంచారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో మండలి దీనిపై ఆన్‌లైన్‌లో బహిరంగ విచారణ జరుపనున్నది. సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పుల వలన విద్యుత్ చౌకగా ఉత్పత్తి చేయవచ్చు. కరెంటు చార్జీలు తగ్గించవచ్చు. భారాలు వేయవలసిన అవసరమే లేదు. కానీ పాలకులు చార్జీలు పెంచుతూనే వున్నారు. ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ భారాలు ఎందుకు పెరుగుతున్నాయి? ఎవరు కారణం? పరిశీలిద్దాం. సాధారణ ప్రజలకు అర్థం కాని రీతిలో విద్యుత్ ఉత్పత్తికి అయిన ఖర్చును పూర్తిగా ప్రజల నుండే రాబట్టే పద్ధతిలో విద్యుత్ రేట్లు ప్రతిపాదించారు. భారీ పరిశ్రమలపై 697 కోట్ల రూపాయల ఛార్జీల పెంపు ప్రతిపాదించారు. ఆదాయం కంటే ఖర్చు 12,792 కోట్ల రూపాయలు అదనంగా ఉంటుందని లోటు తేల్చారు. ఈ లోటును ఎలా భర్తీ చేస్తారో చెప్పలేదు. ప్రభుత్వం ఈ లోటు భరించకపోతే, దొడ్డి దారిన ప్రజలపై ఏదో ఒక రూపంలో భారం వేసే ప్రమాదం ఉంది. ఇదే కాకుండా 2020 నుంచి 2023 వరకు ప్రతి మూడు నెలలకు అదనపు ఖర్చులు లెక్కించి మళ్లీ ట్రూ అప్ చార్జీలు జనం నెత్తిన వేస్తారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రమాదకర విద్యుత్ సంస్కరణలను ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వాటికి దాసోహం అంటున్నది. రాష్ట్రంలోని కోటి 89 లక్షల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధమైంది. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ప్రక్రియ ప్రారంభమైంది. వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు క్రమంగా ఎసరుపెడతారు. సెల్‌ఫోన్ మాదిరిగానే ముందు డబ్బు చెల్లించి కరెంట్ బ్యాలెన్స్ వేయించుకుని విద్యుత్ వినియోగించుకునే విధానం రానున్నది. వ్యవసాయ విద్యుత్ పేరుతో అదానీ కంపెనీతో 30 సంవత్సరాలు పాటు 7 వేల మెగా వాట్ల విద్యుత్ ఒప్పందాన్ని గుట్టు చప్పుడు కాకుండా చేసుకున్నారు. రాష్ట్రంలో బడా కంపెనీలు 29 పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్లాంట్లను పెట్టనున్నాయి. ఈ సంస్థలు 33,240 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి. కృష్ణపట్నంలోని అధునాతన ప్రభుత్వ థర్మల్‌ప్లాంటును అదానీ వంటి బడా కంపెనీలకు కట్టబెట్టటానికి రంగం సిద్ధమయ్యింది. ఇప్పటికే విద్యుత్ మిగులు ఉందని పంపిణీ సంస్థలు ప్రకటించాయి. భవిష్యత్తులో ఈ బడా కంపెనీలు అందించే విద్యుత్ కూడా వస్తే దీన్నంతా ఎవరు వినియోగించాలి? ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ ప్లాంట్లను పూర్తిగా మూత వేసి, బడా కంపెనీలకు దోచుకునే అవకాశం కల్పించే కుట్ర ఇది. అవి ఇష్టారాజ్యంగా రేట్లు నిర్ణయిస్తే ఆ భారం మళ్లీ వినియోగదారులపైనే పడుతుంది. విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వినియోగించే బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం క్రమంగా అదానీ తదితర కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. విదేశాల్లో సైతం ఈ కంపెనీలు గనులు కొనేశాయి. బొగ్గు సరఫరా చేసే పోర్టులు వీరి చేతుల్లోకి వచ్చేసాయి. బొగ్గు కృత్రిమ కొరత సృష్టించారు. రేట్లు పెంచేశారు. దేశంలో బొగ్గు నిల్వలు ఉన్నా ఆరు శాతం బొగ్గును విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది. ఆ భారం వేసేది ప్రజల పైనే. సహజ వాయువుతో విద్యుత్ తయారుచేస్తారు. ఆ గ్యాస్‌ను మన రాష్ట్రంలో ఉన్న కంపెనీలకు కేంద్రం కేటాయించక పోవడంతో ఆ కంపెనీలు మూతపడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా, నిర్ణయించిన ఫిక్స్డ్ చార్జీలు డబ్బు చెల్లించాల్సిందే. ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు విద్యుత్ ఉత్పత్తికి అవకాశం వున్నా దాన్ని నిలిపివేసి, దీర్ఘకాలిక ఒప్పందాల పేరుతో ప్రైవేట్ సంస్థల నుండి అధిక రేట్లు పెట్టి విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. 2022-23 తొలి 6 నెలల్లోనే 24 గంటల సరఫరా సాకుతో ప్రైవేట్ విద్యుత్ కంపెనీల నుంచి 3590 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను అదనంగా రూ.1600 కోట్లు చెల్లించి కొనుగోలు చేశారు. విద్యుత్ నియంత్రణ మండలి రూ.4.31 రేటు నిర్ణయించినా, అధికంగా సగటున యూనిట్‌కు రూ.8.77 పైసలు చెల్లించారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి చోటు చేసుకున్నది. పర్యావరణ పరిరక్షణ పేరుతో సంప్రదాయేతర విద్యుత్ సోలార్, పవన విద్యుత్ (విండ్ పవర్) తదితర విద్యుత్తును ఖచ్చితంగా కొనుగోలు చేయాలని కేంద్రం ఆదేశిస్తున్నది. దీని కోసం ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ప్రస్తుతం రెండు రూపాయలకు దొరుకుతున్న సోలార్ విద్యుత్తును, పాత ఒప్పందాల పేరుతో యూనిట్‌కు రూ.4 నుండి రూ.18 వరకు చెల్లిస్తున్నారు. పవన విద్యుత్‌కు ఐదు రూపాయల వరకు చెల్లిస్తున్నారు. సంప్రదాయేతర విద్యుత్ వల్ల సంవత్సరానికి 5000 కోట్ల రూపాయలు నష్టపోతున్నామని ప్రభుత్వ పంపిణీ సంస్థలే ప్రకటించాయి. అంతేకాకుండా సంప్రదాయేతర విద్యుత్ వినియోగం కోసం ప్రభుత్వ థర్మల్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నా, ఆ విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసి వాటికి ఫిక్స్డ్ చార్జీలు చెల్లిస్తున్నారు.

# గవర్నర్ ప్రసంగం - రాజ్యాంగ ప్రాధాన్యత



ఆర్టికల్ 176 ప్రకారం గవర్నర్ చేసే ప్రసంగం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగం అనే విషయం భారత రాజ్యాంగ వ్యవస్థ గురించి ఎరిగిన వారెవరికైనా తెలిసిన విషయమే. ఆ ప్రసంగంలో గవర్నర్ వ్యక్తిగతమైన అంశాలకు తావులేకుండా కేవలం ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు మాత్రమే ఉంటాయి. ఆ ప్రసంగానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందిగానీ, గవర్నర్ బాధ్యత వహించరు. గవర్నర్ తన స్వంతంగా ఒక్క పదాన్ని కూడా మార్చకూడదు. కాబట్టి, ప్రసంగ పాఠంలోని కొన్ని భాగాలను ఉద్దేశ్యపూర్వకంగానే చదవకుండా గవర్నర్ ఆర్టికల్ 176కు విరుద్ధంగా వ్యవహరించారు. ఈనెల 9వ తేదీన తమిళనాడు అసెంబ్లీలో శాసనసభ్యులను ఉద్దేశించి సాంప్రదాయంగా చేయాల్సిన తన మొదటి ప్రసంగ పాఠంలో గవర్నర్ ముఖ్యమైన, రాజ్యాంగ ప్రాధాన్యతగల ఒక పేరాను చదవకుండా దాటేయడంతో వివాదం చెలరేగింది. ఆ పేరా తమిళనాడులో రాజకీయ, సాంస్కృతిక ప్రాధాన్యతగల ద్రవిడ నమూనా పాలనను సూచించింది. ప్రస్తుత గవర్నర్‌కు, ద్రవిడ నమూనా పాలన లేదా రాజకీయ లేదా దాని గత సాంస్కృతిక భావనకు ఎలాంటి భావోద్వేగపూరితమైన సంబంధం లేదు. అది ఆయన ఉపన్యాసాలు, పరిశీలనల ద్వారా స్పష్టంగా అర్థవుతుంది. ఇక్కడ సమస్య, ఒక ప్రత్యేకమైన రాజకీయ భావజాలం లేదా సాంస్కృతిక సాంప్రదాయం పట్ల గవర్నర్ ఇష్టాయిష్టాల గురించి కాదు కానీ...రాజ్యాంగ అధికారం తన రాజ్యాంగ సంబంధిత బాధ్యతల్ని నిర్వర్తించే క్రమంలో బాగా స్థిరపడ పోయిన, తప్పనిసరిగా పాటించాల్సిన రాజ్యాంగబద్ధమైన ఆచరణలను ఉల్లంఘిస్తుందా అన్నదే సమస్య.

పూర్తి ప్రసంగం...

రాజ్యాంగం లోని ఆర్టికల్ 176 ప్రకారం, ప్రతి సంవత్సరం శాసనసభ మొదటి సమావేశాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులను ఉద్దేశించి గవర్నర్ తప్పకుండా ప్రసంగించి, సమావేశ పిలుపునకు గల కారణాలను వారికి తెలియజేయాలి. ఈ ప్రసంగంలో సూచించబడిన అంశాలను శాసనసభ చర్చించాలని రెండవ నిబంధన చెపుతుంది. ఇక్కడ "ప్రసంగం" అంటే పూర్తి ప్రసంగం. దాటవేయగా పోను మిగిలిన భాగం కాదు. అందువలన, శాసనసభ్యుల ముందు గవర్నర్ చదివేదే పూర్తి ప్రసంగం. దానిలో పేర్కొన్న అంశాలు మొత్తం సభలో సభ్యులందరూ తప్పకుండా చర్చించాలి. ఇక్కడ, గవర్నర్ ప్రసంగంలోని అంశాలు మొత్తం చర్చించడానికి తగిన సమయం కలిగి ఉండే విధంగా మన రాజ్యాంగం శాసనసభకు నిర్దిష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తుంది. ఆర్టికల్ 176 ప్రకారం, గవర్నర్ ప్రసంగం కాకుండా వేరే ఇతర నిర్దిష్టమైన అంశాలను చర్చించడానికి అవసరమైన సమయం కోసం నిబంధనలు రూపొందించాలని రాజ్యాంగం ఎక్కడా చెప్పకపోయిన అంశం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. గవర్నర్ ప్రసంగానికి ఉండే అలాంటి ప్రాధాన్యతను రాజ్యాంగం నొక్కి చెప్తుంది. గవర్నర్ శాసనసభను ఉద్దేశించి ప్రసంగించేందుకు శాసనసభ్యులు హాజరు కావాలని కోరవచ్చని చెప్పే ఆర్టికల్ 175ను పరిగణ లోకి తీసుకుంటే మనకు ఇంకా స్పష్టమవుతుంది. ఆర్టికల్ 175 ప్రకారం తన ప్రసంగానికి హాజరు కావాలని గవర్నర్ కోరే అంశం, ఆర్టికల్ 176 వలె సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాల్సిన అంశం కాదు. ఆర్టికల్ 175 ప్రసంగం లోని అంశాలను చర్చించాల్సిన అవసరం లేదు కానీ, ఆర్టికల్ 176 ప్రకారం గవర్నర్ చేసిన ప్రసంగంలోని అంశాలపై ఖచ్చితంగా సభలో చర్చ జరగాలి. ఒకే రాజ్యాంగం ప్రకారం జరిగే రెండు ప్రసంగాల మధ్య ఉండే తేడాను మన రాజ్యాంగం కలిగి ఉండడం వెనుక ఉన్న కారణం ఏమంటే ఆర్టికల్ 176 ప్రకారం చేసే ప్రసంగంలో శాసనసభకు జవాబుదారీగా ఉండే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, దాని కార్యక్రమాల గురించి ఉంటాయి. ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులకు కార్యనిర్వాహక వర్గం జవాబుదారీగా ఉండడం అనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ముఖ్య సారం. కాబట్టి, ప్రతి సంవత్సరం జరిగే శాసనసభ మొదటి సమావేశంలో శాసన సభ్యులను ఉద్దేశించి గవర్నర్ తప్పకుండా చేసే ప్రసంగం ద్వారా ప్రభుత్వం, ఆ సంవత్సరం తలపెట్టే ప్రధానమైన శాసనసభా కార్యక్రమాలు, గత సంవత్సరం తమ ప్రభుత్వం సాధించిన విజయాలు, భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాల రూపురేఖల వివరాలను తెలియజేస్తుంది. ప్రభుత్వం తన కార్యక్రమాలు, విధానాలను గవర్నర్ ద్వారా శాసనసభకు తెలియజేస్తుంది. ఆ విధంగా ఆర్టికల్ 176 అంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. గవర్నర్ ప్రసంగానికి రాజ్యాంగం అంతటి ప్రాధాన్యత ఇస్తుంటే గవర్నర్ దానిని తిరస్కరిస్తూ...ప్రసంగ పాఠంలోని కొన్ని భాగాలను చదవకుండా దాటేసి, తన స్వంత అభిప్రాయాలను జోడించవచ్చా?

ప్రసంగంలోని పేరాలను దాటేయడం అంటే గవర్నర్ ప్రభుత్వ ఆలోచనలను, భావనలను ఆమోదించడం లేదని అర్థం. ఆర్టికల్ 176 ప్రకారం గవర్నర్ చేసే ప్రసంగం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగం అనే విషయం భారత రాజ్యాంగ వ్యవస్థ గురించి ఎరిగిన వారెవరికైనా తెలిసిన విషయమే. ఆ ప్రసంగంలో గవర్నర్ వ్యక్తిగతమైన అంశాలకు తావులేకుండా కేవలం పభుత్వ విధానాలు, కార్యక్రమాలు మాత్రమే ఉంటాయి. ఆ ప్రసంగానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందిగానీ, గవర్నర్ బాధ్యత వహించరు. గవర్నర్ తన స్వంతంగా ఒక్క పదాన్ని కూడా మార్చకూడదు. కాబట్టి, ప్రసంగ పాఠంలోని కొన్ని భాగాలను ఉద్దేశ్యపూర్వకంగానే చదవకుండా గవర్నర్ ఆర్టికల్ 176కు విరుద్ధంగా వ్యవహరించారు. శాసనసభ్యులు సృష్టించే అలజడి, గందరగోళం కారణంగా గవర్నర్ ప్రసంగ పాఠాన్ని పూర్తిగా చదవలేక పోవడం వేరు. ప్రసంగంలో పేర్కొన్న అంశాలను విభేదించి, తన వ్యక్తిగత అభిప్రాయాలను చేర్చేందుకు రాజ్యాంగం గవర్నర్‌ను అనుమతించదు కాబట్టి ఆయన ప్రసంగంలోని కొన్ని భాగాలను ఉద్దేశ్యపూర్వకంగా దాటేయకూడదు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో గవర్నర్ల చర్యలు తరచుగా విమర్శలకు గురవుతున్నాయి. రాష్ట్ర శాసనసభ తీర్మానించిన బిల్లును ఎటూ తేల్చకుండా తొక్కి పట్టడం, రాజ్యాంగం కల్పించిన ఎంపికల (ఆప్షన్స్)పై ఎలాంటి కసరత్తు చేయకపోవడం, మొత్తం శాసనసభ కసరత్తును నిలిపివేయడం అనేది రాజ్యాంగ ఉల్లంఘనే అని స్పష్టం అవుతుంది. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లులను తొక్కిపట్టే అనుమతిని రాజ్యాంగం గవర్నర్‌కు కల్పించలేదు. బిల్లుల ఆమోదం కోసం గవర్నర్లకు ఎలాంటి కాలపరిమితిని నిర్దేశించకపోవడం వల్ల ఆర్టికల్ 200లో ఉన్న ఏ ఎంపికలను పరిగణలోకి తీసుకోకుండా బిల్లును తొక్కి పట్టవచ్చనే భావనలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఇది రాజ్యాంగ నిబంధనలను తప్పుగా అర్థం చేసుకోవడమే అవుతుంది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలుపవచ్చు. లేదా ఆమోదాన్ని నిలిపివేయవచ్చు. లేదా బిల్లును వెనక్కి తిప్పి పంపవచ్చు. తిప్పి పంపించబడిన బిల్లును ఎలాంటి మార్పులు చేయకుండా మళ్ళీ అసెంబ్లీ తీర్మానం చేస్తే గవర్నర్ ఆ బిల్లును ఆమోదాంచాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం కూడా పంపవచ్చు. ఆ విధంగా, గవర్నర్ బిల్లులను తొక్కిపట్టి, అసెంబ్లీ చేసే శాసనాల కసరత్తును నిలిపివేయకూడదని ఆర్టికల్ 200 స్పష్టంగా తెలియజేస్తుంది. బ్రిటన్‌లో పార్లమెంటు తీర్మానించిన బిల్లుల ఆమోదాన్ని నిలిపి ఉంచడం రాజ్యాంగ విరుద్ధమైన చర్య.

ఇప్పుడొక బహిరంగ సవాల్ ...

రాజ్యాంగ స్థానాలను ప్రశ్నించడానికి, సవాల్ చేయడానికి చేసిన ప్రయత్నాల కారణంగానే ఈ సమస్యలన్నీ ఉత్పన్నం అవుతున్నాయి. గవర్నర్లు అకస్మాత్తుగా ముఖ్యమంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించడం మొదలుపెట్టారు. కొందరు గవర్నర్లు ఆఖరికి ముఖ్యమంత్రులపై దాడి చేయడానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లు కూడా నిర్వహిస్తున్నారు. గవర్నర్లకు సంబంధించిన అసంతృప్తి బహిరంగంగా వ్యక్తం అవుతుంది. ఏ నిర్ణయాలు చేయక రాజ్‌భవన్ లలో బిల్లులు కుప్పలు కుప్పలుగా పేరుకొని పోతున్నాయి. షంషేర్ సింగ్ (1974) నుండి నబమ్ రిబియా (2016) వరకు, గవర్నర్లు కేవలం మంత్రిమండలి సలహా సంప్రదింపులపై మాత్రమే తమ బాధ్యతలు నిర్వహించాలని, ఎన్నికైన ప్రభుత్వాన్ని లక్ష్యపెట్టకుండా స్వతంత్రంగా ఎలాంటి కార్యనిర్వాహక అధికారాలను చెలాయించలేరని సుప్రీంకోర్టు పేర్కొంది. "...ఇలా నియమించబడిన వ్యక్తి రాష్ట్ర శాసనసభలను ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధులపై, ముఖ్యమంత్రి నాయకత్వం వహించే మంత్రి మండలి కింద పని చేసే ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గంపై అధికారాన్ని చెలాయించ కూడద"ని నబమ్ రిబియా కేసులో కోర్టు పేర్కొంది. మనం అనుకుంటున్న విధంగా, రాజ్యాంగం సూత్రబద్ధంగానే ఉండాలని భావిస్తే... పూర్తిగా రాజ్యాంగబద్ధమైన గవర్నర్‌గా రాష్ట్రాల పాలనాపరమైన విషయాల్లో జోక్యం చేసుకునే ఎలాంటి అధికారం లేదని బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్‌లో అన్నారు. మంత్రి మండలి సలహాకు వ్యతిరేకంగా వెళ్లేవిధంగా గవర్నర్లను అనుమతించడం ద్వారా రాష్ట్రంలో ఒక సమాంతర పాలనను సమకూర్చే లక్ష్యం మన రాజ్యాంగానికి లేదని-షంషేర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మన వ్యవస్థ యొక్క సమగ్రతను కాపాడాలనుకుంటే ఇలాంటి వివేకవంతమైన వ్యాఖ్యానాలను ఆలకించాలి. రాజ్యాంగ అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా హద్దులు దాటి, వ్యవస్థను దెబ్బ తీయాలని అనుకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.

# 'వేదామృతం'పై రాద్ధాంతమెందుకు?



బ్రహ్మదేవుని చెమట నుంచి గౌడుల మూల పురుషుడైన కౌడిన్యుడు జన్మించాడని పురాణాలు పేర్కొన్నాయి. త్రిమూర్తులు ఆది, అమర, సామవేదాలు చదువుతూ ఆయనపై అక్షింతలు వేస్తుంటే, స్త్రీతో సంబంధం లేకుండా ఆయనకు ఆది గౌడ్, అమర గౌడ్, వేద గౌడ్, విప్రా గౌడ్, పుంగమ గౌడ్ అనే ఐదుగురు కుమారులు జన్మించారని, కౌండిన్య మహర్షి, ఆయన ఐదుగురు కుమారులు దేవతలకు సురా పానీయం సమకూర్చేవారని గౌడ పురాణం చెబుతోంది. నీరా అనేది ఆల్కహాల్ రహిత ప్రకృతిసిద్ధమైన, రోగనిరోధకశక్తిని పెంచే, ఔషధగుణాలున్న ఆరోగ్యపానీయం. ఒకనాడు ఈ అమృతపానీయం సమాజ ఆహార అలవాట్లలో భాగం. కుతుబ్ షాహిల నుండి అసఫ్ జాహీల వరకు అత్యధిక రెవిన్యూ ఈ పానీయం ద్వారా పన్నుల రూపంలో సమకూరేది. బహుళజాతి కంపెనీల శీతలపానీయాలు, లిక్కర్, బీర్ వంటి విషపూరిత మద్యాన్ని మార్కెట్‌లో పెంచి, ప్రజారోగ్యాన్ని కాపాడే నీరాని గత పాలకులు పక్కకుపెట్టే ప్రయత్నం చేస్తున్నప్పుడు 'గౌడ జన గాంధీ' ధర్మబిక్షం ఉద్యమించి గీత వృత్తిని%--% కాపాడారు, గీత కార్మికులకు భద్రతను కల్పించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ సర్కార్ నీరా విశిష్టతను ప్రపంచానికి చాటింది. అబ్కారి మంత్రి శ్రీనివాస్ గౌడ్ నీరా యూనిట్‌ను ట్యాంక్ బండ్‌పై నెలకొల్పారు. నీరా పానీయానికి వేదామృతం అని పేరు పెట్టడంపై కొంతమంది బ్రాహ్మణులు అభ్యంతరం చెప్పడమే కాక, ఆ పేరు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేదం ఎవరి సొత్తు కాదు. వేదాన్ని సమస్త సమాజం ఆవిష్కరించింది. దీనిపై రాద్ధాంతం తగదు. యజ్ఞనిర్వహణ సందర్భంలో సురను వాడేవారు. అందువల్ల, ఆ ఆహార పానీయానికి వేదామృతం అనే పేరు పెడితే తప్పేమిటి? తాటి చెట్టును కలియుగ కల్పవృక్షంగా పేర్కొంటూ, తాళ పత్రాలపై ఆనాటి ఋషులు, కవులు వేదాలు శ్లోకాలు రాశారు. సురా పానీయానికి వేదానికి దగ్గర సంబంధం ఉన్నందునే నీరాకు పర్యాయపదం వేదామృతం. నీరా యూనిట్‌ను ట్యాంక్‌బండుకే పరిమితం చేయకుండా రాష్ట్రంలో ఆల్కహాల్ రహిత సమాజాన్ని నిర్మించడానికి వీలుగా గ్రామాల్లో నీరాకు మార్కెట్ కల్పించి ప్రజలకు అందించాలి. తాటి ఈత వన పెంపకానికి ప్రభుత్వం భూమి కేటాయించాలనే జీవో 560కి 30 ఏళ్లు వయసొచ్చింది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చిన జీవోలపైన, వాటి వయసు గురించి మాట్లాడాం కానీ ఇది ఇంకా అమలుకు నోచుకోలేదు. గీత వృత్తిని ఆధునికరించాలి, గీత కార్మికులను ఆదుకోవాలి. గీత కార్మికులకు చెట్లెక్కే యంత్రాలను ఇవ్వాలి. శ్రీలంక, ఫిలిప్పైన్స్, ఇండోనేషియా, మలేషియా వంటివి 'తాడ్ వైన్' తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. కానీ కేంద్రంలోని బిజెపి చేతివృత్తులను, కుల వృత్తులను ధ్వంసం చేస్తున్నది. బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటకలో కల్లు నిషేధించారు. కల్లు మత్తు పానీయం కాదని మహాత్మాగాంధీయే ప్రకటించినా, నేటి పాలకులు%--% కల్లును అంటరానిదానిగా చిత్రీకరించి రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారు. కార్పొరేట్ కౌగిలిలో ఇరుక్కున్న చేతివృత్తులు, కులవృత్తులను నిరంతర పోరాటాల ద్వారా రక్షించుకోవాల్సిన అవసరం సమాజానికి ఉంది.

## జీ.వి. పాదయాత్రకు ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానికం





పల్నాడు జిల్లా .వినుకొండ .జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి ): నారా లోకేష్ బాబు ఈనెల 27వ తేదీన చేపడుతున్న యువ గళం పాదయాత్రకు మద్దతుగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదివారం చేపట్టిన పాదయాత్రకు ప్రజలు ప్రభంజనంలో తరలివచ్చారు. నరసరావుపేట రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద నుండి ప్రారంభమైన జి.వి పాదయాత్రకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగ తరలివచ్చారు. నరసరావుపేట రోడ్డు పసుపు దళాలతో జనసంద్రంగా మారింది. వినుకొండ నుండి పది మంచి పార్టీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వరకు సాగే పాదయాత్రకు సంఘీభావంగా టిడిపి నేత ఎరపతినేని శ్రీనివాసులు, జి. కోటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు. లోకేష్ బాబు యువకులం పాదయాత్ర జయప్రదం చేయాలని నిలదీస్తూ జి.వి.పాదయాత్ర ముందుకు సాగింది.

## వినుకొండ నుంచి మదమంచిపాడుకు పాదయాత్ర ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు జివి.ఆంజనేయులు



పల్నాడు జిల్లా .వినుకొండ .జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 న చిత్తూరు జిల్లా కుప్పం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభం కానున్న సంధర్భంగా, పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి.ఆంజనేయులు వినుకొండ నుంచి మదమంచిపాడు (వీరాంజనేయ స్వామి) వరకు,యన్ యస్ పి కాలనీలోని శ్రీ లలితాంబిక సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడెల శివరాం, వినుకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ చీరాల టికెట్ కరణం వెంకటేష్ కే.. అద్దంకి టికెట్ కృష్ణ చైతన్యకే..

**తేల్చి చెప్పిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రి బాలినేని**
**వదంతులు సృష్టించటం సరికాదని హితవు,**
**చీరాలలో జరుగునున్న సమావేశంలో స్పష్టత ఇవ్వనున్న పార్టీ ప్రముఖులు**



చీరాల, జనవరి 22, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యే కరణం బల రామకృష్ణమూర్తి కుమారుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజక వర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు కే, 2024 ఎన్నికలలో వైసిపి చీరాల టికెట్ ఖాయం అన్న విషయం ముఖ్యమంత్రి జగన్ స్వయంగా చె ప్పారని, వదంతులు నమ్మాల్సిన అవసరం లేదని, మాజీమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి తేల్చి చెప్పేశారు. అలాగే అద్దంకి నియోజకవర్గంలో వైసిపి టికెట్ కృష్ణ చైతన్యకే ఖాయమని స్పష్టం చేశారు. ఆయా అంశాలను పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారని, అయినా కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేయడం సరికాదని, ఇలాంటి వదంతులు సృష్టించటం మానుకోవాలని హితవు పలికారు. చీరాలలో జరగనున్న వైఎస్సార్సీపీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో పార్టీ ప్రముఖులు, రీజనల్ జిల్లా అధ్యక్షులు, మరోసారి ఈ విషయాన్ని స్పష్టంగా ప్రకటించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మూడున్నర సంవత్సరాలలో 33 లక్షల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్ ది

## నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 117 వ రోజుకు చేరిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం






పల్నాడు జిల్లా. నరసరావుపేట .జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి): మూడున్నర సంవత్సరాలలో వైయస్సార్ ప్రభుత్వం 33 లక్షల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇల్లు నిర్మిస్తున్నామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. 117 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి పట్టణంలోని 10వ వార్డులో పర్యటించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డు కు విచ్చేసిన ఎమ్మెల్యే కి వార్డు వాసులు ఘన స్వాగతం పలికారు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి.. మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు. మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా వైయస్సార్ ప్రభుత్వంలో పదో వార్డుకు 5 కోట్ల 21 లక్షలతో సంక్షేమ పథకాలను అందించామని అన్నారు. వాలంటరీ సచివాలయ వ్యవస్థల ద్వారా రాష్ట్రం బాగుందని అన్నారు. వార్డులో ఇప్పటివరకు 121 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశామని 20 మందికి టి డ్కో గృహాలు అందించామని తెలిపారు ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్ర మొత్తం 33 లక్షల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ హయాంలో 24 సంవత్సరాలు వాళ్లు పరిపాలించారని ఆ 24 సంవత్సరాల లో ఎన్ని పట్టాలు మంజూరు చేశారు తెలపాలని అన్నారు. ఏ రాష్ట్రము లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి వార్డులో అమ్మవడి, చేయూత, విద్యా దీవెన వైయస్సార్ భరోసా మంచి పథకాలను అందుకొని ఎంతోమంది కుటుంబాల కు లబ్ధి చేకూరిందని అన్నారు. నరసరావుపేటలో ఇప్పటివరకు జగనన్న కాలనీలో 2000 ఇల్లు పూర్తి చేసామని ,2000 ఇల్లు నిర్మాణం జరుగుతున్నాయని మిగిలిన 2000 ఇల్లు వచ్చే మార్చి కల పూర్తి చేస్తామని అన్నారు. చంద్రబాబు తన తప్పును కూడా సరి చేసుకోకుండా ఎదుటివారిపై నిందలు మోపుతున్నాడని అన్నారు .ఇప్పటికే 11 మందిని ఎనిమిది మందిని బలి తీసుకున్నారని , చంద్రబాబు చనిపోయిన కుటుంబాల గురించి మాట్లాడలేకపోతున్నారని అన్నారు. గతంలో 29 మందిని బలి తీసుకున్నారు అని మొత్తం సుమారు 40 మందిని చంద్రబాబు



బలి తీసుకున్నాడని అన్నారు అతనికి ముఖ్యమంత్రి అవ్వాలని ఉద్దేశంతో ఎంతమంది ప్రజలు అయినా బలి తీసుకుంటారని అన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఎన్ని మోసాలు చేసిన ప్రజలు నమ్మరని మళ్ళీ వచ్చేది వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని అన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు బల ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి జాతిస్థాయి బండలాగుడు బల ప్రదర్శన కార్యక్రమం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎస్పీ రవిశంకర్ రెడ్డి ,వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ,పుడ చైర్మన్ మిట్టపల్లి రమేష్ .పల్నాడు ఉత్సవాలలో భాగంగా గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మెమోరియల్ జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బల ప్రదర్శన కార్యక్రమాలు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జాతీయస్థాయి బండలాగుడు బల ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి





సంవత్సరం 150 నుండి 170 జతలు ఎడ్ల జతలు వస్తాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో 9 రికార్డులు వచ్చాయని అన్నారు. ఈ ఎడ్ల పోటీలు 8 రోజులు జరుగుతాయని తెలిపారు .ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి నాగేశ్వరరావు, మంత్రి గోవర్ధన్ రెడ్డి, మంత్రి రజిని, మంత్రి అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి ,పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి ,పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నంబూరు శంకర్రావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి చుట్టుపక్కల రైతులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ ఆర్థిక విధానాలను వ్యతిరేకిద్దాం: ఏ ఐ టి యు సి కన్వీనర్ కాసా రాంబాబు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి.) విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యమం 600 రోజులైంది సందర్భంగా దీక్షలను జయప్రదం చేయండి పల్నాడు జిల్లా ఏఐటీయూసీ కన్వీనర్ కాసారాంబాబు పిలుపు...... ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఏ ఐ టి సి పల్నాడు జిల్లా కన్వీనర్ కాసారం బాబు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం 600 రోజులైంది సందర్భంగా ఈనెల 23 24 తేదీల్లో జరిగే దీక్షలను 25వ తేదీన జరిగే కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీ%బ%సీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని అనిఆయన పిలుపునిచ్చారు నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అధికారులు వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి ఒకే ఒక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ ని అమ్మడాన్ని ఏఐటీ యుసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం కోసం విశాఖ నగరంలో ఈ నెల 27న మహా గర్జన జరుగునుందని వారికి సంఘీభావంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో దీక్షలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చిన్న, జాను సైదా , రాజు, శీను, ఖాజావలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కాలేజ్ లో ప్రశాంతంగా ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ కానిస్టేబుల్ వ్రాత పరీక్షలు



చీరాల, జనవరి 22, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ వ్రాత పరీక్షలు ప్రశాంతముగా ముగిసినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా తెలియజేశారు. ఆదివారము రాష్ట్ర స్థాయి పోలీస్ కానిస్టేబుల్ వ్రాత పరీక్షలకు, రీజనల్ కో ఆర్డినేటర్ గా, కళాశాల ప్రధానోధ్యాపకులు డా. మొయిద వేణు గోపాల రావు వ్యవహరించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, బాపట్ల జిల్లా రీజినల్ పరిధిలో, ఈ పరీక్షలను 15 కళాశాలల్లో నిర్వహించినట్లు, బాపట్ల రీజియన్ లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, బాపట్ల ఫార్మసి కళాశాలతో పాటు, మరో 12 డిగ్రి,జూనియర్ కళాశాలలలో ఈ పరీక్షలను నిర్వహించారని, వీటి స్ట్రాంగ్ రూమ్ ను, సెయిం ట్ ఆన్స్ కళాశాలలోనే, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రీజియన్ పరిధిలో 15 సెంటర్లలో పరీక్షలకు, 8,566 మంది అభ్యర్థులు గాను, 8106 హజరయ్యారని, వీరిలో అత్యధికంగా సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో 3,600మంది కి గాను, 3433 హాజరు అయ్యారని తెలిపారు. ఈ పరీక్షలకు సూపరెంటెండెంట్ గా డా. యస్.వి.డి అనిల్ కుమార్,డా.కె.జగదీష్ బాబు లు వ్యవహరించారు. ఈ వ్రాత పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిందని, ఉదయం 9గంటల నుండి వ్రాత పరీక్షకు హాజ రయ్యే అభ్యర్థుల హాల్ టికెట్, ఒరిజినల్ ఐ.డి ప్రూఫ్ ను పరిశీలించిన పిదప కళాశాల లోకి అనుమతించారని తెలిపారు. అభ్యర్థులు, పరీ క్షలకు సంబంధించిన నియమ నిబంధనలు, సూచనలను పాటించేవిధముగా, తగు సూచనలను చేసి, మొబైల్ పోన్స్ మరియు ఇతర ఎలక్ట్రి కల్ గాడ్జెట్స్ ను అనుమతించలేదన్నారు. అభ్యర్థులు సరైన సమయానికి పరీక్షలకు హాజరై, ప్రశాంతముగా పరీక్షలను నిర్వహించడానికి తోడ్ప డినందుకు కృతజ్ఞతలను తెలియజేశారు. బాపట్ల జిల్లా యస్. పి. వకుల్ జిందాల్ పరీక్షల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ వ్రాత పరీక్షలకు బందోబస్తును నిర్వహించడానికి చీరాల డి.యస్. పి శ్రీ కాంత్, సి.ఐలు, యస్.ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ పరీక్షలకు వేటపాలెం ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది తమ వైద్య సేవలను అందజేశారు.



# వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం ఖాయం

## మోసపోయిన యువతలో ఆత్మస్థైర్యం నింపేందుకే లోకేష్ పాదయాత్ర

## నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు





పల్నాడు జిల్లా .నరసరావుపేట .జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి.): లోకేష్ పాదయాత్రతో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు పతనం ఖాయమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక 18 వార్డ్ అరండల్ పేటలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ జగన్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలను అక్కున చేర్చుకునేందుకు నారా లోకేష్ పాదయాత్ర వేదిక కానున్నది అని అన్నారు.మోసపోయిన యువతలో లోకేష్ ఆత్మ స్థైర్యం నింపనున్నారన్నారు.యువగళం పాతయాత్రతో తెలుగుదేశం అధికారంలోకి రావటం ఖాయమని పేర్కొన్నారు.పాదయాత్రను అడ్డుకోవాలని ప్రభుత్వం కుట్రలు,కుతంత్రాలు చేస్తుందని ధ్వజమెత్తారు.అందులోభాగంగానే జీవో నెం.1ను తెచ్చారన్నారు.లోకేష్ యువగళం పాదయాత్ర ప్రభంజనం సృష్టించనుందని చెప్పారు.మూడున్నరేళ్ళ వైసీపీ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యంగా ఉద్యోగ,ఉపాధి కరువై యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.జాబ్ క్యాలెండర్ పేరుతో లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఆశచూపిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారన్నారు.టీడీపీ హయాంలో యువతకు అందించిన 3 వేల రూపాయల నిరుద్యోగ భృతిని రద్దు చేశారన్నారు.పంటలకు గిట్టుబాటు ధర లేక రైతు కుదేలయ్యారన్నారు.మూడున్నరేళ్ళలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాకపోగా జే ట్యాక్స్ వేధింపులతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలిపోయారన్నారు. పోలవరం ప్రశ్నార్థకం అయ్యిందన్నారు. రాజధాని అమరావతిని చంపేరన్నారు. అశాస్త్రీయంగా జిల్లాల విభజన జరిగిందన్నారు. శాంతిభద్ తల వైఫల్యంతో మహిళలకు రక్షణ కరువైందని డా??చదలవాడ ఆందోళన వ్యక్తం చేశారు.నిత్యావసర ధరలు,పన్నుల మోతతో పేద,మధ్య తరగతి ప్రజల జీవనం భారమైందన్నారు.ఈ నెల 27 నుంచి చిత్తూరు జిల్లా కుప్పం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభం కానున్నదని చెప్పారు.400. రోజులు 4 వేల కిలోమీటర్ల దూరం సాగే పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని డా??చదలవాడ కోరారు. ఈ కార్యక్రమంలో కొర్నెపాటి సంజీవ రావు,చేకూరి కోటేశ్వర రావు,నారాయణ సింగ్,శ్రీనివాస రావు,మక్కెన శ్రీనివాసరావు,కొల్లి వెంకటేశ్వర్లు, మెట్టు వెంకటేశ్వర రెడ్డి,పేరేపొగు దాసు,ప్రకాష్,చల్లా సుబ్బారావు, మీరవాలి,కూరపాటి శ్రీను,మాబు, సుబ్బు,సత్యం,పెద్ద నాగేశ్వరావు, గుండాల సురేష్, చక్రపాణి,పుచ్చకాయల బసవేశ్వరరావు,ముచ్చు వీరయ్య,జాస్తి ప్రసాద్ రావు, సలీమ్,బాషా,గౌస్ పీరా,సుభాని,కోవూరు బాబు, చెన్నయ్య,ఖలీల్,ప రమేశ్వరరావు, శ్రీకాంత్,నల్మాన్,బాబు,ఉమర్,అమర్,నాగవరవు ప్రసాద్,అంకమ్మ,బంగార,బోస్,రమేష్ టీడీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీసీపీ మేరీ ప్రశాంతి సీఐ సతీష్



నందిగామ జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి ఆది వారం పోలీస్ కానిస్టేబుల్స్ పరీక్ష ప్రశాంతంగా నిర్వ హించారు స్థానిక సీఐ సతీష్ అన్ని రకాలుగా పట్ట ణంలోని అన్ని సెంటర్లలో పటిష్టమైన నిఘా వ్యవ స్థ ను ఏర్పాటు చేశారుపరీక్ష జరిగే సమయంలో డిసిపి మేరీ ప్రశాంతి తనిఖీ నిమిత్తం నందిగామ పరీక్ష సెంట ర్లను దర్శించారు. ఈ సందర్భంగా డిసిపి మేరీ ప్రశాం తి మాట్లాడుతూ కంచిక చర్ల నందిగామ 17 సెంట ర్లను ఎలాట్ చేయటం జరిగిందని ఈ అన్ని సెంటర్ల లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య ఎగ్జామ్ ని ర్వహించడం జరిగిందని దీనికి సిఐ సతీష్ కృషి అభి నందనీయమని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సీఐ సతీష్ మాట్లాడుతూ ఎగ్జామినేషన్ హాల్లో సెల్ ఫోన్లు పేజర్లు ఇతర ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలను అ నుమతించమని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమని ఆయన తెలిపారు

## అయ్యదేవర కాళేశ్వరరావు - మాడపాటి హనుమం తరావుల జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మొండితో క జగన్ మోహన్ రావు



నందిగామ జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని ఎన్.ఎస్.పి. కాలనీ కళాకారుల సంక్షేమ భ వన్ ఆవరణలో బళ్లారి రాఘవ కళా సమితి ఆధ్వ ర్యంలో నిర్వహించిన అయ్యదేవర కాళేశ్వరరావు మాడపాటి హనుమంతరావుల జయంతి ఉత్సవాల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ ప్రాంతం నుంచి ఎంతోమం ది మహానుభావులు రాష్ట్ర రాజకీయ రంగంలో మరి యు స్వాతంత్ర సమర యోధులుగా చరిత్రలో నిలి చారని, అంతటి మహానుభావులకు జన్మనిచ్చిన ప్రాం తమైన నందిగామలో వారి జయంతి ఉత్సవాలు బ ళ్లారి రాఘవ కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిం చ డం అభినందనీయమని చెప్పారు, అయ్యదేవర కా శేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి శాసనసభ సభా పతిగా - మాడపాటి హనుమంతరావు ప్రజా సమస్య లపై పోరాడుతూ హైదరాబాద్ తొలి మేయర్ గా ని యమింపబడ్డారని, ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు, అదేవిధంగా క ళాకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని, కళాకారుల పెన్షన్లను పెద్ద ఎత్తున మంజూరు చేస్తూ వారికి ఆర్థికం గా చేయూతనిస్తుందన్నారు, అనంతరం స్థానిక నా యకులు పాలేటి సతీష్ - రేపాల మోహన్ రావు లు అందజేసిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కళాకా రు లకు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళపాటి గోపాలకృష్ణ సాయి ,స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బళ్లారి రాఘవ కళాశాల సభ్యులు, పలు వురు కళాకారులు పాల్గొన్నారు

## ఆర్టీసీ లో ప్రయాణం అంటే ఒక భద్రత... ఆ బాధ్యత, నమ్మకం డ్రైవర్ల పై ఉంది



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 22 (ప్రజా పాలన ప్రతినిధి): ఆర్టీసీలో ప్రయాణం అంటే ఒక భద్రత ఆ భద్రత బాధ్యత నమ్మకం డ్రైవర్లపై ఉంటుంది అని డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పరంధామ రెడ్డి అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లాలో, 34 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఆర్. టి. సి డిపో, నరసరావుపేట నందు డ్రైవర్లకు మరియు ఆర్.టి.సి సిబ్బందికి రోడ్ భద్రత పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరందామ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతు ఆర్.టి.సి లో ప్రయణమంటే భద్రతతో కూడిన ప్రయణమని ప్రజలలో ఒక నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా డ్రైవ్ చెయ్యాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని అన్నారు. ట్రాఫిక్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో రోడ్ రూల్స్ ఖచ్చితంగా పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. డ్రైవర్లు అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అయన డ్రైవర్లను కోరారు. ఆర్. టి. సి. ఆర్. ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ అనుకోకుండా జరిగే ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని ప్రమాదల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎం. వి. ఐ. సిహెచ్. రాంబాబు రోడ్రూల్స్ ను డ్రైవర్లకు వివరించారు. ఇంకా ఈ సమావేశంలో డిపో మేనేజర్ వీరాస్వామి, అధిక సంఖ్యలో డ్రైవర్లు మరియు మెకానిక్ పాల్గొన్నారు.

## యూ.టి.ఎఫ్. జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు





నందిగామ జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం ని ర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావే శంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు ముందుగా యూ.టి.ఎఫ్. వ్యవస్థాపకులు దాచూరి రామిరెడ్డి - సుబ్బారావు, ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీలు మ రి యు మృతి చెందిన సభ్యుల చిత్రపటాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవ స్థ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం తీసుకుం టున్న నిర్ణయాలకు ఉపాధ్యాయులు మరియు ఉపా ధ్యాయ సంఘాలు కూడా సహకరించాలని కోరారు, ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేయడం లేదని - విద్యావ్యవస్థలో తెస్తున్న మా ర్పులు ముందుగా కొంత ఇబ్బంది కలిగించిన - భవి ష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తాయని చెప్పారు, అదేవిధంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఇంగ్లీష్ మీ డియం ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని - ఉపాధ్యాయుల సమస్యలను కూడా ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందనే విశ్వాసంఉం దన్నారుఅనంతరం ఎమ్మెల్యేని యుటిఎఫ్ సభ్యులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యా య ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పలువురు ఉపాధ్యా య నాయకులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్




నందిగామ జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో కస్తాల మరియమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కోచింగ్ సెంటర్ లో శి క్షణ పొందిన విద్యార్థులకు నేడు పోలీస్ కానిస్టేబుల్స్ రాత పరీక్ష కోసం ఎన్టీఆర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో వారి సౌక ర్యా ర్థం కోసం ఎమ్మెల్యే - ఎమ్మెల్సీ ల సొంత నిధులతో ఉ చితంగా బస్సులు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాలకు వి ద్యార్థులను పంపారుఈ సందర్భంగా ఉచిత కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్ వాసుదేవరావు మాట్లాడుతూ ఎ మ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు -ఎ మ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నిరుద్యో గులు- యువత కోసం లక్షలాది రూపాయల సొంత నిధులతో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడ మే కాకుండా, చివరికి వారు పరీక్ష రాయడానికి కూడా పరీక్షా కేంద్రాలకు వెళ్ళటానికి సొంత నిధులతో ప్ర త్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఉచిత కోచింగ్ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఉలవలపూడి నరేంద్ర తదితరులు పాల్గొ న్నారు

## ఆర్ బి కే ల ద్వారా రైతులకు ప్రభుత్వ చేయూత : వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, జనవరి 22, ప్రజాపాలన : రైతు భరోసా కేంద్రాల ద్వారా, ధాన్యం కొనుగోలు చేస్తూ, రైతులకు ప్రభుత్వం చేయూతను అందిస్తుందని, వ్యవసాయసలహా మండలి( ఆర్.బి.కె )చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం పిట్టువారిపాలెం గ్రామంలో, ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఏదైనా పంటతో, రైతులు నష్టపోయే అవకాశం ఉన్నా, ధాన్యానికి తేమ ఉన్నా, ఆశించిన గిట్టుబాటు ధర లభించకపోయినా, అటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. రైతులు అందరూ ధాన్యం అమ్మిన తర్వాత, సంబంధిత రశీదును తీసుకొని, భద్రపరుచుకోవాలన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వారికి నష్టం కలగకుండా , ప్రభుత్వంకృషి చేస్తుందని, రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి, 21 రోజులలోపు,డబ్బులు చెల్లించడం జరుగు తుందని స్పష్టంచేశారు.

## భారత హేతువాద సంఘ చైర్మన్ రావిపూడి వెంకటాద్రి మృతి బాధాకరం.- చీరాల ఎమ్మెల్యే కరణం.బలరామ్



చీరాల, జనవరి 22, ప్రజాపాలన : భారత హేతువాద సంఘ చైర్మన్, హేతువాది మాసపత్రిక సంపాదకులు, ప్రముఖ రచయిత రావిపూడి వెంకటాద్రి మృతి బాధాకర మని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. పర్చూరు నియోజకవర్గం, ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో,రావిపూడి వెంకటాద్రి పార్థివ దేహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యు లకు,తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.వీరితో పాటు మాజీ సర్పంచ్ చుండూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేశినేని నాని జన్మదిన వేడుకలు



జగ్గయ్యపేట జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి: ప ట్ట ణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) జన్మదిన వేడుకలు ఘనంగాజరిగా యి. ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరామ్ చిన్నబాబు తెదేపా నేతలతో కలిసి పాల్గొని కేక్ కటింగ్ చేసి ఎంపీ కేసినేని నానికి శుభాకాంక్షలు తెలియజే శారుఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, షేక్ సత్తార్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, గుంజ నరసయ్య, వేదులా పురి సైద వార్డ్ కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి కం చేటి గీతారాణి పేరం సైదేశ్వర రావు, సంగెపు బుజ్జి బాబు, గొట్టే నాగరాజు, యామార్తి బోస్ యాదవ్, పునుగుపాటి పుల్లయ్య, చిలుకూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## పాఠ్యపుస్తకాలలో వైసీపీ రంగులు సిగ్గుచేటు



నరసాపురం, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజల సొమ్ముతో ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలలో వైసీపీ రంగులు, ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలను ముద్రించడం వైసిపి నేతల పబ్లిసిటీ పిచ్చికి పరాకాష్ట అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు విమర్శించారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఆదివారం కార్యాలయంలో నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొత్తూరి రామరాజు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పదవతరగతి విద్యార్థుల కోసం ముద్రించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలపై ఒక చిత్రంపై వైకాపా రంగులు, ముఖ్యమంత్రి జగన్, మంత్రులు, జడ్పీ చైర్మన్ సీఈఓ ఫోటోలను పుస్తక వెనుక భాగంలో ప్రభుత్వ పథకాల వివరాలతో ముద్రించడం సరైందికాదని విమర్శించారు. ప్రజల సొమ్ముతో వైసీపీ ప్రభుత్వ పథకాలను పుస్తకాలలో ముద్రించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గతంలో సచివాలయలకు, టిట్కో ఇళ్లకు వైసిపి రంగులు వేయగా కోర్టు మొట్టికాయలు వేసిందని అయినప్పటికీ బుద్ధిరాని వైసీపీ నేతలు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి, బస్సు స్టేషనుకు, పాత టౌన్ పోలీస్ స్టేషన్ వద్దనున్న డ్వాక్రా భవనానికి వైసీపీ రంగులు వేయడం దారుణమని ఆయన ఎద్దేవా చేశారు. ఈ పరిపాలకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని పాఠ్యపుస్తకాలలోని రంగులను తొలగించకపోతే టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పాల శివప్రసాద్, జిల్లా అధ్యక్షుడు తిరుమాని హేమంత్, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, కొలచన పద్మ, హుస్సేన్, కోరాడ పాపారావు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మురిపాక సారథి, పి సత్యనారాయణ, సతీష్, మురిపాక హరి, అంబటి లక్ష్మీనారాయణ, ఎన్ నాగరాజు, దొంగ పద్మారావు పాల్గొన్నారు.

## ఎపి టూ వీలర్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ 19వ ఆవిర్భావ వేడుకలు



పొన్నూరు జనవరి22( ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ 19వ వార్షికోత్సవ ఆవిర్భావ వేడుకలు చేబ్రోలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి టూ వీలర్ మెకానిక్ యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గుంటూరు నుండి చేబ్రోలు వరకు యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. మామిడి తోపులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ రకాల ఆటోమొబైల్, ఆటో పార్ట్స్ కంపెనీలు ఏర్పాటు చేసిన 21 స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథులుగా టీవీఎస్ కంపెనీ అధినేత చుక్కపల్లి రమేష్, టూవీలర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అసిఫ్ అలీ, రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మారావు, సంతోష్ హోండా అధినేత చుక్కపల్లి జగన్ మోహన్ రావు , సరిపుడి సుజుకి చైర్మన్ సరిపూడి అనిల్, రాష్ట్ర ట్రెజరర్ షేక్ జుబేర్, గుంటూరు నగర ప్రెసిడెంట్ కడియం రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో మెకానిక్ సోదరుల సమస్యలు , పరిష్కార మార్గాలు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. కార్యక్రమంలో వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి లాటరీ తీసి బహుమతులను అందించారు

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



పొన్నూరు జనవరి22( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యే కిలారి రోశయ్య కు హారతులతో స్వాగతం పలికారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇల్లు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉన్నామన్న ఎమ్మెల్యే కిలారికి తెలిపారు. బుక్లెట్ చూపిస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన వివరించారు. ప్రతి సచివాలయానికి 20 లక్షల ద్వారా మౌలిక అభివృద్ధి వసతులకు ఉపయోగపడే విధంగా గ్రామాభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు , భవనం వంశీ రెడ్డి , ఆకుల వెంకటేశ్వరావు, గ్రామ నాయకులు పడాల శెట్టి శివ నాగులు, పాలపర్తి సుబ్బారావు, మత్తి గోపి, శ్యాం ప్రసాద్, శేషయ్య తదితర నాయకులతోపాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్లడం రైతాంగానికి ఎమ్మెల్యే వసంత భరోసా



జి. కొండూరు:జనవరి 22:(ప్రజాపాలన ప్రతి నిధి):మైలవరం నియోజవర్గ పరిధిలోని వెల్లడం గ్రామంలోని గ్రామపంచాయతీ మోటర్ ప్రాబ్లం వలన రైతులకు సమస్య ఏర్పడటంతో,విషయం తెలుసుకున్న మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మోటార్ రిపేర్ చేయించి,రైతాంగానికి నీటిని అందించడం శుభపరిణామం మని,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు యర్రమల రాంభూపాల్ రెడ్డి అలాగే సర్పంచ్ పత్తిపాటి ధర్మరాజు,ఎంపీటీసీ ఉదయ భాస్కర్ రెడ్డి ఆదివారం పత్రిక ముఖంగా హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగానే రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ,ఎమ్మెల్యే వసంత రైతాంగానికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తారని తెలిపారు.

### 34వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ తస్లీమా భాను ఆధ్వర్యంలో కేశినేని శ్రీనివాస్ (నాని) జన్మదిన వేడుకలు



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని 34 డివిజన్ అధ్యక్షురాలు షేక్ తస్లీమా భాను ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని ) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ రాష్ట్ర నాయకులు ఎంఎస్ బేగ్ తదితరులు పాల్గొని పేదలకు సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సుకాశి కిరణ్ డివిజన్ నాయకులు అలాగా శ్రీనివాసరావు,ఏకుల రత్న, వీరబాబు, పోలమ్మ, దినా, టీం టిడిపి పశ్చిమ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రేన్ వక్కపొడి అధినేత గ్రంధి కాంతారావు జన్మదిన వేడుకలు



గుంటూరు :ప్రముఖ పారిశ్రామికవేత్త జాతీయ స్థాయిలో గుంటూరు నగరానికే గర్వకారణమైన విరాట్ క్రేన్ వక్కపొడి అధినేత అయిన జీ వి యస్ ల్ కాంతారావు జన్మదిన వేడుకలు సంపత్ నగర్ లోని కార్యాలయ వేదిక లో కన్నుల పండుగ గా జరిగాయి.గుంటూరు కే తల మానికమైన క్రేన్ వక్కపొడి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కీర్తి శేషులు క్రేన్ వక్కపొడి సంస్థల వ్యవస్థాపకులు గ్రంధి సుబ్బారావు అడుగు జాడల్లో అయన తనయుడు గా ఉన్న కాంతారావు సంస్థ ను ముందుకు తీసుకు వెళుతూ మంచి ఆదరణ పొందటం ముదావహం.కాగా ఈ రోజు అయన సంస్థ కార్యాలయం లో జరిగిన జన్మదిన వేడుకల్లో శాసన మండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి ఆయనను కలిసి శా లువల తో మేమెంటో లతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రేన్ వక్క పొడి నీ అన్ని వర్గాలు వారు ఆదరించే విధంగా ముందుకు నడపటం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.అంతే కాకుండా క్రేన్ అంటే వితరణ కు మారు పేరు అని ఎన్నో దేవాలయాల నిర్మాణం లకు సహాయ సహకారాలు అందించిన వితరణ శీలి,స్నేహశీలి కాంతారావు అని కొనియాడారు.అయన ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఇంకమంచి సమాజంలో భాగస్వామ్యం కావాలని కోరారు. మరో నేత గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆయనకు ఘనంగా సత్కరించి ఎంతో మంది కి ఉపాధి అవకాశాలుకల్పించిన గోప్ప వ్యక్తి క్రేన్ అధినేత కాంతారావు గుంటూరు నగరానికి చెందిన వారు కావటం మనందరికీ గర్వకారణం అన్నారు.ఇంకా ఆయనకు శుభా కాంక్షలు తెలిపిన వారిలో గుంటూరు నగర డిప్యూటీ మేయర్ షేక్ షాజీలా , వైయస్సార్సీపి సీనియర్ నేత షౌకత్,విద్యార్థి విభాగ అధ్యక్షులు పానుగంటి చైతన్య , గుంటూరు నగర ఆర్యవైశ్య సంఘం నాయకులు స్నేహితులు శ్రేయోభిలాషులు ,వ్యాపారవేత్తలు ,తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు

## మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అనుచరులు వలన మా కుటుంబానికి ప్రాణగండం ఉంది: పోలీసులకు సర్పంచ్ పిల్లి రామారావు ఫిర్యాదు



జి.కొండూరు:జనవరి 22:(ప్రజాపాలన ప్రతి నిధి):జి.కొండూరు మండల పరిధిలోని గంగినేని గ్రామ సర్పంచ్ పిల్లి రామారావు ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గ్రామపంచాయతీ రహదారి పక్కన మా ఇంటి ముందు విద్యుత్ స్తంభం వేసే విధానంలో కొంత మంది టిడిపి వర్గీయులు,శనివారం అడ్డుపడి మాపై గొడవపడ్డారని దీనిపై మేము చట్టప్రకారం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.మేము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక-నన్ను రాజకీయంగా ఎదిరించలేక,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శిష్యులు మంగళంపాటి వెంకటేశ్వరరావు,కోపూరి చిట్టిబాబు వారి అనుచరులు 40 మందితో కలిసి,మా ఇంటిపై,మా కుటుంబం పై, అమానుషంగా దాడి చేసి మమ్మల్ని తిట్టి, మా పై దాడి చేశారని సర్పంచ్ పిల్లి రామారావు తెలిపారు.శనివారం రాత్రి జరిగిన దాడిలో సిహెచ్ వెంకటకృష్ణ అనే వ్యక్తికి తలపై తీవ్రంగా గాయం అయ్యిందని,అలాగే సాగర్ల పుల్లారావు,పిల్లి వెంకాయమ్మ,పిల్లి కళ్యాణి కి తీవ్ర గాయాలు అయ్యాయని సర్పంచు తెలియచేశారు.గంగినేని గ్రామంలో నేను అంటూ లేకపోతే తెలుగుదేశం పార్టీకి తిరుగులేకుండా వుండేదని ఉద్దేశంతో, నన్ను రాజకీయంగా ఎదిరించలేక-నన్ను చంపేటందుకు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వర్గం ప్రీ-ప్లాన్ గా నన్ను హతమార్చేటందుకు నాపై,మా ఇంటి పై,కుటుంబం పై దాడి జరగడానికి కారకులయ్యారని సర్పంచ్ పిల్లి రామారావు పత్రిక ముఖంగా తెలిపారు.ఇప్పటికైనా పోలీసులు చట్ట ప్రకారం నాపై దాడి చేసిన వారిపై,చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని సర్పంచు కోరారు.

## సర్పంచ్ పిల్లి రామారావు కుటుంబం పై,టిడిపి నేతల దాడి అమానుషం



జి.కొండూరు:జనవరి 22:(ప్రజాపాలన ప్రతి నిధి):మండల కేంద్రమైన జి.కొండూరులో మండలంలోని పలువురు వైకాపా నేతలు,గ్రామ సర్పంచులు ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,గంగినేని గ్రామ సర్పంచ్ పిల్లి రామారావు కుటుంబంపై శనివారం రాత్రి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అనుచరులు 40 మందితో కలిసి రాళ్లు,కర్రలతో టిడిపి వర్గం సర్పంచ్ ఇంటి పై,వారి కుటుంబం పై దాడి చేయడం అమానుషమన్నారు.ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల జడ్పిటిసి మెంబర్ మందా జక్రధరరావు (జక్రి)మాట్లాడుతూ,గంగినేని గ్రామ అభివృద్ధికి ఎంతో సేవలందిస్తున్న సర్పంచ్ పిల్లి రామారావు,ఎంపీటీసీ పిల్లి ప్రసాదుల కుటుంబంపై టిడిపి గూండాలు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జక్రి తెలిపారు.ప్రతి వైకాపా కార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగానే మాజీ జడ్పిటిసి కాజా బ్రహ్మయ్య మాట్లాడుతూ,గతంలో గంగినేని గ్రామం టిడిపికి అనుకూలంగా ఉండేదని,కానీ నేడు సర్పంచుగా పిల్లి రామారావు గెలుపొందాక,గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేస్తూ,పార్టీలకు-అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తున్నాడని, పిల్లి రామారావు పై గ్రామంలో మంచి ఆదరణ పెరిగిందని,ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ మనుగడ ఉండదనే ఉద్దేశంతో టిడిపి నేతలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని కాజా బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగానే వైకాపా మండల పార్టీ అధ్యక్షులు నెల్లూరు లీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తులో పూట్ట గతులు ఉండవనే ఉద్దేశంతోనే టిడిపి నేతలు ఇలాంటి దాడులు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామ సర్పంచ్లు,వార్డు మెంబర్లు,వైకాపా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్టమ్స్ యాక్ట్ 60వసంతాలు పూర్తి



కాకినాడ ప్రజా పాలన ప్రతినిధి: పరిశుభ్రతే దేశ ప్రగతికి సోపానమని ప్రతి ఒక్కరు స్వచ్చత వైపు అడుగులు వేయాలని కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ సాధు నరసింహ రెడ్డి పిలుపునిచ్చారు. కస్టమ్స్ యాక్ట్ 60వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వచ్ఛ పక్వాడలో బాగంగా కాకినాడ కస్టమ్స్ హౌస్ ఆధ్వర్యంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ (కేఎస్ పిఎల్), పోర్ట్ డిపార్ట్మెంట్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పీఎఫ్), ఫారెస్ట్ అధికారులు, ఆల్ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల సహకారంతో హెూప్ ఐలాండ్ లో గల టూరిజం పరిసర ప్రాంతాలలో ఆదివారం క్లీనింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్లాస్టిక్, గాజు సీసాల వ్యర్ధాలను సేకరించి కాకినాడ నగరపాలక సంస్థ డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా కస్టమ్స్ అడిషనల్ కమీషనర్ సాధు నరసింహ రెడ్డి మాట్లాడుతూ కస్టమ్స్ యాక్ట్ 60 వసంతాలు పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ పక్వాడలో బాగంగా కాకినాడ హెూప్ ఐలాండ్ ను పర్యాటకుల సౌకర్యార్థం క్లీన్ చేయడం జరిగిందన్నారు. సుమారు 170మంది ఈ కార్యక్రమంలో పాల్గొవడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ కే.విజయ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వి.వెంకటరెడ్డి లు సూచించారు. అనంతరం కాకినాడ సిపోర్ట్ లిమిటెడ్ సీఈవో మురళీధర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బీచ్ ను రెండు సంవత్సరాలకు దత్తతు తీసుకుని 5మంది సిబ్బందితో రోజు క్లీన్ చేయించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత అనేది అలవాటుగా మారిందన్నారు. పలు డిపార్ట్మెంట్ ల తో కలిసి క్లీన్ చేయడం ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. పోర్ట్ ఆఫీసర్ శ్రీధర్మశాస్త్ర మాట్లాడుతూ చెత్తను డ్రైనేజ్ లో వేయడం ద్వారా నేరుగా సముద్రంలో కలిసి పర్యావరణానికి, మత్స్య సంపదకు నష్టం కలుగుతుందని, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ హాస్పటల్ ఎండీ డాక్టర్ రామకృష్ణ, బెల్ రైస్ అధినేత రాఘవరెడ్డి, కేఎస్ పీఎల్ కెప్టెన్ జాకబ్, జీఎం మురళీ కృష్ణ, ఎస్ పీఎఫ్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, కస్టమ్స్ సూపరిండెండెంట్ లు సీ హెచ్ సతీష్ సింగ్, ఈ శ్రీనివాస్ చౌదరి, కే శివ కుమార్, సీ హెచ్ ఈశ్వర్, కే వెంకటేష్, పీ.ఆనంద రావు, సుధాకర్, హేమంత్ మీనా, పూర్ణ చందర్ రావు, కే కన్నారావు, ఎస్ సత్యనారాయణ, మనోజ్ సింగ్, విజయ్ కుమార్, సుధీర్ కుమార్, ఇన్ స్పెక్టర్ లు రామరాజు, రామకృష్ణ వేణుగోపాల్, అర్పిత్ సింగ్, నేమాని ఈశ్వర్, బి కృష్ణ, పి అమర్నాథ్, జితేందర్, మినిస్టీరియల్ సిబ్బంది పీఎస్ మూర్తి, శ్రీనివాస్, బి శంకర్, ఎస్ కే మస్తాన్, కాకినాడ వెటర్నరీ పాలి క్లినిక్ డాక్టర్ జి రవి బాబు, ఆల్ ఈజ్ వెల్ సంస్థ ప్రతినిధి కిషోర్ కుమార్, సీ హెచ్ కమలాకర్ రావు, టీవీఎస్ఎన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సభ్యులు, పోర్ట్, కాకినాడ సీపోర్ట్, ఫారెస్ట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు దర్శనభాగ్యం కలిగేనా..? మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్తిబాబు



గొర్రిపూడి: కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం సామాన్యులకు అందని ద్రాక్షైందని తిరుపతి దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ మరియు కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే లిపిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తిలి అన్నారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం లిగొర్రిపూడిలో ఇంటింటికి మీ అన్నతలక్ష్మి ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలనులి మండల క్లస్టర్ ఇంచార్జ గండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దేవుడిని సామాన్యులకు దూరం చేస్తున్నారన్నారు. హిందువులపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఉచిత దర్శనం, సుపథం, బ్రేక్ దర్శనం మొదలైనవి అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి అందరికీ సాధ్యం కావడం లేదన్నారు. ఆన్లైన్లో సుపథం బుక్ చేసుకోవాలంటే ఓ పెద్ద ప్రహసనమే అని చెప్పారు. ఆన్లైన్ను నమ్ముకుంటే జీవిత కాలంలో దర్శన భాగ్యం కలగదనే ఆవేదన భక్తుల నుంచి వినవస్తోందన్నారు. సామాన్య భక్తులకు ఉచిత దర్శనం అందుబాటులోకి తీసుకొచ్చిన సరైన వసతులు కల్పించకపోవడంతో పసిపిల్లలు, బాలింతలు, మహిళలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. టీటీడీ పాలకులు, ఉన్నతాధికారులు సామాన్య భక్తుల మొర ఆలకించడం లేదని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బుంగా సింహాద్రి, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు నాయకులు కానూరి సురేష్, శ్రీనివాసరావు, చప్పిడి రాము, ఊబా రాము, ఓలేటి సూర్యనారాయణ, పాట్నీడి రాంబాబు, కాకర్ల బుజ్జి చౌదరి, పంపన కన్నారావు, వనుం నారాయణరావు, ఆట్ల గోవిందరాజు, చాట్రా ఇమ్మానుయేల్, మట్టపర్తి కొండ, యలమంచిలి సుకుమార్, మాత అబ్బాయి, బోజ్జ భవాని సాంబశివరావు, గుత్తుల లక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీ.వి. పాదయాత్ర లో పాల్గొన్న నరసరావుపేట టిడిపి నాయకులు



పల్నాడు జిల్లా. వినుకొండ. జనవరి 202 (ప్రజాపాలన ప్రతినిధి): నారా లోకేష్ బాబు ఈ నెల 27వ తేదీన చేపడుతున్న యువ గళం పాదయాత్రకు మద్దతుగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదివారం చేపట్టిన పాదయాత్రకు ప్రజలు ప్రభంజనంగా తరలివచ్చారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, తెలుగు యువత నాయకులు రఫీ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ కేశినేని నాని జన్మదిన వేడుకలు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సయ్యద్ ఫయాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక 35వ డివిజన్లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్ సుఖశి కిరణ్, షేక్ తస్లీమా భాను, షేక్ హబీబ్, టీడీపీ డివిజన్ నాయకులు కొట్టేటి సరిత, అరవ పెరుమాళ్లు, పశ్చిమ నియోజకవర్గం టీం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రాత పరీక్ష ప్రారంభం



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి. వి.కె.ఆర్ వి.ఎన్.బి, ఏ.జీ.కె కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్" 'గుడివాడ' లొ ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారి కానిస్టేబుల్ ఎగ్జామినేషన్స్ సవ్యంగా నిర్వహించటం జరిగిందని సుపెరిటెండెంట్ కె.డివిఎల్ శ్యాంసుందర్ తెలియజేసినారు.మొత్తం 984 మందికి105 మంది హాజరు కాలేదని,879 మంది స్టూడెంట్స్ హాజరయ్యారని,గుడివాడ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ గుత్తా. ప్రసాద్ రీజనల్ కోఆర్డినేటర్ అని వారి నుండి గైడెన్స్ తీసుకుని అంత స్వవ్యంగానిర్వహించామని, మాల్ ప్రాక్టీస్ గాని, స్టూడెంట్స్ నుండి ఇన్ డిసిప్లేన్ లాంటివి జరగలేదని, పోలీస్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ పూర్తిగా సహకరించటం వలన అంత సవ్యంగా నిర్వహించమని తెలియజేసినారు.గుడివాడ వన్ టౌన్ సిఐ గోవిందరాజులు మాట్లాడుతూ! పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కాలేజ్ రెండిటి యందు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలియజేసినారు.



# రెండు రోజుల్లో వంద కోట్లు దాటనున్న పఠాన్?

షారుఖ్ ఖాన్ హీరోగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన పఠాన్ మూవీ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకి వస్తుంది. సుమారు 4 ఏళ్ళ తర్వాత షారుక్ నుంచి రాబోతున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఓ వైపు నెగిటివ్ ప్రచారం నడుస్తున్నా కూడా ఈ సినిమా చూడటానికి ప్రేక్షకులు అడ్వాన్స్ బుకింగ్ తో రికార్డు సృష్టిస్తున్నారు. ఇప్పటికే మొదటి వారం రోజులకి సంబందించిన అడ్వాన్స్ బుకింగ్స్ ముంబైలో చాలా థియేటర్స్ లో అయిపోయినట్లు తెలుస్తుంది. యూఎస్ లో కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి. అడ్వాన్స్ బుకింగ్ ద్వారానే ఈ సినిమా రికార్డు స్థాయిలో కలెక్షన్స్ ని అప్పుడే రాబట్టింది అని తెలుస్తుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్ ల ద్వారా సుమారు 20 కోట్లకి పైగానే మొదటి రోజు కలెక్షన్స్ వచ్చాయనేది




అంచనా. ఇదిలా ఉంటే షారుక్ ఖాన్ సినిమా చూడటానికి ఇండియన్ వైజ్ గా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హై వోల్టేజ్ కంటెంట్ కావడంతో పాటు యాక్షన్ ఎలిమెంట్స్ పవర్ ఫుల్ గా ఉండటంతో ట్రైలర్ తోనే సినిమా భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలో అడ్వాన్స్ బుకింగ్స్ గట్టిగా జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమా మొదటి రోజు 40 నుంచి 45 కోట్ల నెట్ రాబట్టే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే రెండో రోజు కూడా 50 నుంచి 52 కోట్ల వరకు నెట్ కలెక్ట్ చేసే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. అలాగే రెండు రోజుల్లో వంద కోట్ల గ్రాస్ ని పఠాన్ మూవీ చేరుకుంటుంది అని ట్రెండ్ పండితులు విశ్లేషిస్తున్నారు. పాజిటివ్ టాక్ వస్తే మొదటి ఐదు రోజుల్లో 180 నుంచి 200 కోట్ల వరకు ఈ మూవీ కలెక్ట్ చేసే ఛాన్స్ ఉందనే టాక్ బిటౌన్ లో వినిపిస్తుంది. కచ్చితంగా బాలీవుడ్ ఇండస్ట్రీకి పఠాన్ తో మంచి రోజులు వస్తాయనే అందరూ భావిస్తున్నారు. రీసెంట్ గా ప్రధాని మోడీ సైతం సినిమాలని అడ్డుకునే ప్రయత్నం రాజకీయ నాయకులు గాని పార్టీ కార్యకర్తలు గాని చేయవద్దని పిలుపునిచ్చారు. ఆ తరువాత పఠాన్ కి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పూర్తిగా మారినట్లు కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే పఠాన్ సినిమాతో మళ్ళీ బాలీవుడ్ బ్యాక్ టూ ఫామ్ అని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో దీపికా పదుకునే జాన్ అబ్రహం లాంటి స్టార్స్ నటిస్తూ ఉండగా పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకుల ముందుకి వస్తుంది. మరి ట్రెండ్ పండితుల అంచనాలు అందుకునే విధంగా పఠాన్ మూవీ కలెక్షన్స్ ఉంటాయా లేదా అనేది తెలియాలంటే మరో మూడు రోజులు వేచి చూడాలి.

## కన్నడ సినిమాలు దున్నేయడం ఖాయమే?




కన్నడ సినీ పరిశ్రమ ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. కన్నడ సినీ పరిశ్రమ కేజీఎఫ్ ఎంట్రీతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. కేజీఎఫ్ సినిమా సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఆ తర్వాత కన్నడలో సూపర్ హిట్ గా నిలుస్తున్న సినిమాలను ఇతర భాషల్లో డబ్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అంతేకాక కొంతమంది కన్నడ సినిమాలనే పాన్ ఇండియా సినిమాలుగా రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర హీరోగా రెండు సినిమాలు పాన్ ఇండియా లెవెల్లో తెరకెక్కుతున్నాయి. కబ్జా అనే సినిమాలో ఉపేంద్రతో పాటు కిచ్చా సుదీప్ కూడా నటిస్తుంటే... మరో సినిమాలో ఉపేంద్ర ఒక్కడే కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక అర్జున్ సర్జా మేనల్లుడు దుర్వాసన అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. అదేవిధంగా హాంబలే ఫిలిమ్స్ శ్రీమురళీ హీరోగా భగీర అనే సినిమా చేస్తోంది. ఇలా వరుస ఆసక్తికరమైన ప్రాజెక్టులను ఇప్పుడు కన్నడ సినీ పరిశ్రమ వారు కూడా తెరకెక్కిస్తున్నారు. గత ఏడాది విడుదలైన చార్లీ 777 కాంతారా వంటి సినిమాలు ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. ఇప్పుడు కన్నడ దర్శకులు మేకర్స్ లైన్లో పెట్టిన ఈ సినిమాలను చూస్తుంటే కచ్చితంగా కన్నడ సినీ పరిశ్రమ ఈ ఏడాది కూడా మంచి హిట్లు అందుకుని దేశవ్యాప్తంగానే కాదు... ప్రపంచ వ్యాప్తంగా కూడా మంచి గ్రాస్ దక్కించుకునే అవకాశాలు అయితే కనిపిస్తున్నాయి. కన్నడ దర్శకుడు ప్రశాంత్ నీల్.. సలార్ సినిమా చేస్తుంటే... పృథ్వీరాజ్ హీరోగా హొంబలే ఫిలిం సంస్థ మరో సినిమా కూడా చేస్తోంది. ఇవన్నీ చూస్తుంటే కచ్చితంగా కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చే సినిమాలు సూపర్ హిట్లుగా నిలిచే అవకాశాలున్నాయి. ఒకప్పుడు కన్నడ సినీ పరిశ్రమ మీద పెద్ద ఆసక్తి ఉండేది కాదు. కానీ ఇప్పుడు కన్నడ సినీ పరిశ్రమ మీద కూడా అందరూ దృష్టి పెడుతున్నారు.

## రామ్ చరణ్ తో కలిసి థియేటర్ కు షారుక్?



చాలా కాలం పాటు సినిమాలకు దూరంగా ఉన్న షారుక్ ఖాన్ మధ్యలో కొన్ని సినిమాలలో అతిథి పాత్రలు చేశారు. కానీ హీరోగా పూర్తిస్థాయి సినిమా మాత్రం చేయలేదు. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం పఠాన్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సర్వం సిద్ధమైంది. హిందీ సహా తమిళ తెలుగు భాషల్లో ఈ సినిమా జనవరి 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలవుతోంది. ఈ సినిమాలో షారుఖ్ ఖాన్ సరసన దీపికా పదుకొనే హీరోయిన్ గా నటిస్తుండగా... జాన్ అబ్రహం అనే మరో బాలీవుడ్ హీరో కీలకపాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా హిందీ తెలుగు తమిళ భాషల్లో విడుదలవుతున్న నేపథ్యంలో షారుక్ ఖాన్ ఒక ట్విట్టర్ చాట్ సెషన్ నిర్వహించాడు. ఈ సందర్భంగా సినిమా విడుదలవుతున్న రోజు తెలుగు రాష్ట్రాలలో ఏదైనా థియేటర్ను సందర్శించే అవకాశం ఉందా అని అడిగితే షారుక్ ఖాన్ దానికి ఆసక్తికరంగా సమాధానం ఇచ్చారు. వాటిలో రాంచరణ్ కనుక నన్ను ఏదైనా థియేటర్ కి తీసుకువెళ్తే అప్పుడు నేను థియేటర్లను సందర్శిస్తానని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు అభిమానులందరూ రామ్ చరణ్ ఎలాంటి సమాధానం ఇస్తారు అని ఆసక్తికరమైన ఎదురుచూస్తున్నారు.

## పవన్ తో గోపీచంద్ మలినేని సినిమా.. ఇప్పట్లో లేనట్లేనా!

సంక్రాంతికి విడుదలైన వీరసింహారెడ్డి ఎంత బ్లాక్ బస్టర్ అయిందో చెప్పనక్కర్లేదు. ఈ సినిమాను గోపీచంద్ మలినేని తెరకెక్కించారు. ఇందులో బాలకృష్ణ యాక్టింగ్ కు ఫ్యాన్స్ మొత్తం ఫిదా అయ్యారు . బాలకృష్ణకు జోడిగా హనీ రోజ్ శృతిహాసన్ నటించారు. ఇక ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు 120 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు తెలుస్తోంది. తాజా విషయం ఏమిటంటే గోపీచంద్ మలినేని నెక్స్ట్ సినిమా ఎవరితో చేయబోతున్నారన్నది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలోనే ఒక విషయం బయటకు వచ్చింది. ఆయన నెక్స్ట్ ఫిలిం పవన్ కళ్యాణ్ తో చేస్తున్నారనే వార్తలు అయితే బయటకు వచ్చాయి. తాజాగా దీనిపై గోపీచంద్ కూడా క్లారిటీ ఇచ్చారు. పవన్ తో సినిమా చేయడంపై ఆయన స్పందించారు. పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాల్సి ఉందని చెప్పుకొచ్చారు. తనకిష్టమైన వారు ఇద్దరు ఉన్నారని.. అందులో ఒకరు బాలయ్య రెండు పవన్ కళ్యాణ్ అని చెప్పారు. పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాకంటే తనకి ఇంకా టైం పడుతుందని వెల్లడించారు. అయితే ఆయనతో చేసే సినిమా ఎలా ఉంటుందని ప్రశ్నకి ఈ డైరెక్టర్ సమాధానం ఇచ్చారు. పవన్ మార్క్ ఫన్ ఉంటూనే మాస్ యాక్షన్ మూవీగా తీస్తానంటూ వెల్లడించారు. అటు మాస్.. ఇటు క్లాసు మిక్స్ చేసి తీస్తాను అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ చాలా బిజీగా ఉన్నారు. ఆయన చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. క్రిష్ దర్శకత్వంలో హరిహర



వీరమల్లు పూర్తి చేయాల్సి ఉంది. దీంతోపాటు హరిశంకర్ తో భగత్ సింగ్ చేయనున్నారు. అలాగే సుజిత్ తో ఒక సినిమా చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. సుజిత్ రన్ రాజా రన్ మూవీతో ఫామ్ లోకి వచ్చాడు. ఆ తర్వాత ప్రభాస్ తో సాహూ సినిమా తీశాడు. ఈ సినిమాలు పూర్తి చేయాల్సి ఉండగా... గోపీచంద్ పవన్ మూవీ ఇప్పట్లో పట్టలెక్కే అవకాశం లేదనే చెప్పాలి. అందులోను ఏపీ ఎలక్షన్లో పవన్ కళ్యాణ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇవన్నీ పూర్తవ్వాలంటే ఇంకా రెండేళ్ల పడుతుందని చెప్పవచ్చు. అప్పటిదాకా వీరికి కాంబినేషన్లో సినిమా వస్తుందని నమ్మకం అయితే లేదు.

## పరుగు హీరోయిన్ ఇప్పుడు ఏం చేస్తుందో తెలుసా?



అల్లు అర్జున్ కెరీర్లో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన చిత్రాల్లో పరుగు మూవీ ఒకటి. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా బాగా కనెక్ట్ అయింది. ప్రేమించి పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకోవడం అనేది ఈ జనరేషన్ లో చాలా కామన్ అయిపోయింది. అయితే ప్రేమించి లేచిపోయి పెళ్లి చేసుకోవడం చాలా చిన్న విషయం కావచ్చు. కానీ దాని వెనుక ఒక కుటుంబం వేదన ఉంటుంది. తల్లిదండ్రులు జీవితకాలం అవమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇవన్నీ తెలుసుకోకుండా ప్రతి అమ్మాయి ప్రేమించిన వాడితో కుటుంబాన్ని వదిలి వెళ్లిపోవడానికి రెడీ అయిపోతుంది. అయితే తల్లిదండ్రులు ఎన్ని అవమానాలు భరించిన కూడా పిల్లల ప్రేమను మాత్రం ఏమీ అనలేరు అనే పాయింట్ తో పరుగు సినిమాని బొమ్మరిల్లు భాస్కర్ తెరకెక్కించారు. దిల్ రాజు ప్రొడక్షన్లో ఈ సినిమా వచ్చింది. యావరేజ్ టాక్ తో మొదలైన సినిమా బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ మూవీలో అల్లు అర్జున్ జోడిగా షీలా అనే హీరోయిన్ నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా తర్వాత కూడా ఆమె అదుర్స్ మూవీలో ఎన్టీఆర్ కి జోడిగా నటించింది. తర్వాత హీరో రామ్ తో మస్కా సినిమా చేసింది. కన్నడంలో కొన్ని సినిమాలలో నటించింది. అయితే కమర్షియల్ హీరోయిన్ గా సక్సెస్ రాకపోవడంతో తర్వాత బ్యూటీ సినిమాలకు స్వస్తి చెప్పింది. తెలుగులో పాటు కన్నడ మలయాళం తమిళ్ హిందీ సినిమాల్లో కూడా నటించింది. అయితే కమర్షియల్ గా సక్సెస్ కాకపోవడంతో ఆంధ్రకు చెందిన వ్యాపారవేత్త సంతోష్ రెడ్డిని పెళ్లి చేసుకొని వివాహ జీవితంలోకి అడుగు పెట్టింది. ప్రస్తుతం భర్తతో పాటు వ్యాపారంలో భాగస్వామ్యంగా ఉంటూ వ్యాపారవేత్తగా రాణించే ప్రయత్నం చేస్తుంది. ఆమె చివరిగా 2018లో రామ్ హీరోగా తరికెక్కిన హైపర్ మూవీలో కనిపించింది. మొత్తానికి స్టార్ హీరోల పక్కన నటించిన కూడా కమర్షియల్ హీరోయిన్ గా సక్సెస్ కాలేక కెరియర్ ముగించిన హీరోయిన్స్ జాబితాలో షీలా కూడా ఈ విధంగా చేరిపోయింది

## మన మంగళం శ్రీను అక్కడ ఫుల్ బిజీ అయ్యాడే!

కమెడియన్ గా సుదీర్ఘ కాలం కెరీర్ కొనసాగించి ఆ తర్వాత అందాల రాముడు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన సునీల్ కెరీర్ టర్న్ ల మీద టర్న్ లు అన్నట్లుగా సాగుతోంది. హీరోగా ఆశించిన స్థాయిలో సక్సెస్ లు దక్కక పోవడంతో ఆ మధ్య మళ్లీ కమెడియన్ గా కెరీర్ లో బిజీ అవ్వాలని భావించాడు. ఇన్నాళ్లు కమెడియన్ గా.. కామెడీ హీరోగా సునీల్ ను చూసిన జనాలకు పుష్ప లో మంగళం శ్రీను పాత్రలో విభిన్నంగా సునీల్ ను చూపించడం జరిగింది. అంతకు ముందు సునీల్ ను కొన్ని సీరియస్ పాత్రల్లో చూశాం కానీ మంగళం శ్రీను పాత్రకు జనాలు బాగా కనెక్ట్ అవ్వడం జరిగింది. దాంతో ఇప్పుడు సునీల్ ను జనాలు ఆ పాత్రల్లో ఎక్కువ చూసే ఆసక్తి కనబర్చుతున్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ తాజా చిత్రం జైలర్ లో కీలక పాత్రలో నటించే అవకాశం ను సునీల్ దక్కించుకున్నాడు. అంతే కాకుండా మరో తమిళ సినిమా లో కూడా సునీల్ కీలక పాత్రలో అదే డార్క్ షేడ్ లో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. విశాల్ మార్క్ ఆంటోనీ సినిమాలో సునీల్ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు స్పెషల్ గా పోస్టర్ ను విడుదల చేసి ప్రకటించారు. సునీల్ పాత్ర ను పరిచయం చేస్తూ పోస్టర్ ను విడుదల చేశారు అంటే మార్క్ ఆంటోనీ లో సునీల్ పాత్ర ఎంత కీలకంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఒక వైపు తెలుగు లో కమెడియన్ గా.. సీరియస్ పాత్రల్లో నటిస్తూనే మరో వైపు తమిళంలో వరుసగా సినిమాల్లో నటించడం విశేషం. ప్రస్తుతం తమిళంలో సునీల్ నటిస్తున్న నాలుగు అయిదు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఈ ఏడాదిలోనే సునీల్ తమిళ సినిమాలు బాక్సాఫీస్ వద్ద క్యూ కట్టబోతున్నాయి.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com